ప్రజాశక్తి

సోమవారం 9 సెప్టెంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును మానుకోవాలి

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలేటి కృష్ణయ్య

ప్రజాశక్తి - ఇంకొల్లు

ప్రభుత్వ కార్యాలయాలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును టిడిపి ప్రభుత్వం ప్రారంభించిందని, దీని వెనుక అసలు ఉద్దేశం రైతులు, గృహ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే ప్రయత్నమేనని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలేటి కృష్ణయ్య ఆరోపించారు. మండల పరిధిలోని గంగవరంలోని మంచాల వెంకట రామయ్య, రంగమ్మ కల్యాణ మండపంలో రైతు సంఘం సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ బంధువైన శిరిడి సాయి ఎలక్ట్రికల్స్ ఆధ్వర్యంలో తయారు చేసిన స్మార్ట్ మీటర్లు ఇప్పుడు టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు మెల్ల మెల్లగా సిద్ధమవుతుందన్నారు. అందులో భాగంగా కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు స్మార్ట్ మీటర్లు చేసినట్లు తెలిపారు. వైసిపి బాటలోనే టిడిపి ప్రభుత్వం విద్యుత్ స్మార్ట్ మీటర్ల విషయంలో నడస్తుందన్నారు. ఇదంతా ప్రధాని మోడీ మిత్రుడు ఆదానికి లబ్ధి చేకూర్చటానికేనని ఆయన ఆరోపించారు. రైతులు, విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల అనంతరం విద్యుత్ వినియోగానికి ఫోన్లో రీఛార్జి మోడల్ విధానం ప్రవేశ పెడతారన్నారు. దీంతో రైతులకు నష్టం కలుగుతుందని చెప్పారు.

మాట్లాడుతున్న వి. కృష్ణయ్య

రైతు ఖాతాల్లో రూ.20వేలు జమ చేయాలి

ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ బాబు రైతు భరోసా కింద ప్రతి రైతుకు రూ.20వేలు వారి ఖాతాల్లో జమ చేస్తామని మాట ఇచ్చారన్నారు. అదే మాట టిడిపి మాజీ అధ్యక్షుడు, మంత్రి అచ్చం నాయుడుతో పాటు కూటమి ప్రభుత్వంలో ప్రస్తుత మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రచారం చేశారన్నారు. ఆ మేరకు వెంటనే కష్టకాలంలో ఉన్న రైతుల ఖాతాల్లో రూ.20వేలు జమ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే కనీసం రెండు విడతలుగా కేంద్ర ప్రభుత్వం ఈపాటికి

▶ 3లో

అంతా నిస్తేజమే కనిపి స్తోంది. అల్ప పీడనంతో భారీ వర్షాలు కురి శాయి. జిల్లాల ోపెద్దగా నష్టమేమీలేదు .విజయవాడ వరదలో మునిగిపోయింది. ఇప్పటికీ బుడమేరు ముంపు వల్ల సమీపంలోని కాలనీల్లో నీళ్లున్నాయి. సహాయక చర్యల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులతోపాటు పలువురు ఎమ్మెల్యేలూ అక్కడే నిమగ్నమైఉన్నారు.

అంతా నిస్తేజం..

- అందరి చూపు విజయవాడ వరదలపైనే
- ఇక్కడ మందగించిన పాలన..ఆగిన సమీక్షలు
- బదిలీల కోసం అధికారుల ఎదురుచూపులు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

మంత్రులు డాక్టర్ వీరాజంనేయస్వామి ,గొట్టిపాటి రవికుమార్ బాపట్ల జిల్లాలో గొట్టిపాటి, అనగానీ సత్య ప్రసాద్ పర్యటిస్తూ సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. వరదలతో విషాదాలు, నష్టాలు భారీగా ఉన్నాయి. బాపట్ల జిల్లాలో భారీగా పంట నష్టం జరిగింది. ఇక జిల్లాలో పాలన మందగించింది. ఇక్కడి అధికారులు కూడా కొందరు సహాయక చర్యల కోసం విజయవాడ వెళ్లారు. ఆహారం, ఇతర సాయాలు అందించే పనుల్లో ఉన్నారు. దీంతో సాధారణ పాలన వారం రోజులుగా మందగించింది. మంత్రులతోపాటు ఎమ్మెల్యేలు కూడా ఇతర అంశాలపై దృష్టి సారించలేదు. గురుపూజోత్సవ కార్యక్రమానికి జడ్‌పి చైర్‌పర్సన్ వెంకాయమ్మ హాజరయ్యారు. మంత్రులుగానీ పాలకపక్ష ఎమ్మెల్యేలు రాలేదు. జిల్లాలో సమీక్షలు ఆగిపోయాయి. అధికారిక కార్యక్రమాలూ పెద్దగా లేవు. సాధా సీదా కార్యక్రమాలే కనిపిస్తున్నాయి. జిల్లా అభివృద్ధికి సంబంధించిన ఎజండా ఏమీలేదు. సమస్యల పైనా చర్చలేదు. వరదలతో కీలకమైన అంశాలూ మరుగునపడ్డాయి. సాగునీటిపై సందిగ్ధం వీడలేదు. పదిరోజుల క్రితం ఆరుతడి పంటలకే సాగర్ నీరిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇపుడు కృష్ణానదిలో నీళ్ల చూశాక మాగాణికి నీరివ్వకపోతే రైతులు ఊరుకుంటారా ?అనేదీ ఆలోచించాలి. దీనిపై ప్రభుత్వం తక్షణం దృష్టి సారించాల్సి ఉండగా వరదల వల్ల ఆటంకంగా మారింది. ఇపుడు జిల్లాల్లో సమస్యలపై ఆలోచన చేసే పరిస్థితిలో మంత్రులు కూడా కనిపించడంలేదు. ఇక జిల్లా అధికారుల బదిలీలు ఆగస్టు నెలాఖరు లోపు పూర్తి చేయాల్సిఉండగా వరదల వల్ల ఇవి కూడా ఆగిపోయాయి. జిల్లా అధికారులందరూ బదిలీల కోసం ఎదురుచూస్తున్నారు. కొందరు రిటైర్ అవుతున్నారు. వారిస్థానాల్లో కొత్తగా అధికారులను వేయాల్సి ఉండగా అవి కూడా లేవు. ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ తాజాగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కొత్త అధికారి నియమించాల్సి ఉంది. కొందరు జిల్లా

▶ 3లో

నీటిలోనే పంటలు

- దెబ్బతిన్న అరటి తోటలు
- ఇప్పటికీ నీటిలోనే పసుపు, కంద
- రైతులకు అపార నష్టం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

లంక గ్రామాల్లో పంటలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. . రైతులు కోలుకోలేని రీతిలో నష్టపోయారు. వరదల సమయంలో కొందరు ఇతర ప్రాంతాలకు కట్టుబట్టలతో వెళ్లారు. మరి కొందరు తమ ఇంటి మిద్దెలపైకి కొద్ది సామానులతో ఉన్నారు. వరదనీరు కొద్దిగా తగ్గుముఖం పట్టాక నివాసాల వద్దకు చేరుకుని ఇంటి సామానులు ఆరబెట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. మెటార్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు దెబ్బతినడంతో మరమ్మతులు చేయించుకుంటున్నారు. ద్విచక్ర వాహనాలు మరమ్మతులకు గురికావడంతో మెకానిక్‌లు గ్రామాలకు వచ్చి రిపేరు చేస్తున్నారు. మురుగునీరు బయటకు వెళ్ళే పరిస్థితి లేకపోవడంతో లోతట్టు ప్రదేశాలు నీటిలోనే ఉన్నాయి. నివాసాల మధ్య పెద్దపెద్ద గుంతల్లో నీరు నిలిచి ఉన్నాయి. అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపడుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లోని పాఠశాలలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. ఇంజన్ల ద్వారా వరదనీరు బయటకు పంపుతున్నారు.పశువులు,జీవాలకు ఎలాంటి నష్టం జరుగకుండా వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారు. ప్రజలకు నిత్యావసర సరకులు ఉచితంగా అందజేస్తున్నారు. కొన్ని కాలనీలకు ఇతర ప్రాంతాల నుంచి దాతలు ట్రాక్టర్ల ద్వారా భోజనాలు తెచ్చిపెడుతున్నారు.

దెబ్బతిన్న అరటి తోటలు

నీటిలోనే పంటపొలాలు

పంట పొలాలు ఇంకా వరదనీటిలోనే ఉన్నాయి. ఉరకెత్తుతున్నాయి. అన్ని

▶ 3లో

వరద నీటి లోనే ఉన్న కంద పంట

ముంచుకొస్తున్న వరద ముప్పు

◆ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి ◆జిల్లా కలెక్టర్ వెంకట మురళి

స్థానికులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

వరద ప్రమాదం ముంచుకొస్తుందని, లంక గ్రామాలలోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి విజ్ఞప్తి చేశారు. కొల్లూరు మండల పరిధిలోని ఆవులవారి పాలెం, సుగుణలంక, నక్క పాయ, ఈపురుపాలెం, పెసర్లంక గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదివారం విస్తృతంగా పర్యటించారు. వరద నుంచి లంక గ్రామాలు తేరుకోక ముందే మరోసారి వరద వస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే రెండో హెచ్చరిక జారీ అయినట్లు తెలిపారు. ప్రజలు యుద్ధప్రాతిపదికన సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలన్నారు. అనంతరం రోటరీ క్లబ్ ప్రతినిధులు అందిస్తున్న సహాయక చర్యలను కలెక్టర్ అభినందించారు. ఈపురులంక గ్రామంలో 1,690 మందికి బియ్యం, కందిపప్పు, గోధుమ రవ్వ, బొంబాయి రవ్వ, నూనె, కారం, పసుపు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు, బిస్కెట్లు తదితర వస్తువులు అందించడం గొప్పవిషయమన్నారు. పిడుగురాళ్ల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 110 క్లబ్బులు కలిసి రూ. 20 లక్షలు విలువైన నిత్యావసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రకాష్ జైన్, రేపల్లె ఆర్‌డిఒ హేలా షారోన్, రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-పొదిలి

యుటిఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా పొదిలి తాలూకా పరిధిలోని ఉపాధ్యాయుల ఆటల పోటీలను స్థానిక ప్రభు త్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం ఘనం గా నిర్వహించారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలలో భాగంగా పొదిలి, మర్రిపూడి, కొనకనమిట్ల మండలాల ఆటల పోటీలను జిల్లా కార్యదర్శి పి బాల వెంకటేశ్వర్లు లాంఛనంగా ప్రారంభించారు. ఈ పోటీలలో విజేతలైన వారు ఈ నెల 16న జరుగు యుటిఎఫ్ జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు అబ్దుల్ హై, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బుజ్జిబాబు, మూడు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ రెడ్డి, పి వెంకటేశ్వర్లు, లింగయ్య, కోటేశ్వరరావు, నాసర్ అహమ్మద్, కామేశ్వరరావు, మూడు మండలాల యుటిఎఫ్ సభ్యులు, పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కబడ్డీ, క్రికెట్, పరుగు పందెం, బ్యాడ్మింటన్, వాలీబాల్, త్రో బాల్, 400 మీటర్ల నడక పోటీలు నిర్వహించారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో పొదిలిలో జరుగుతున్న ఆటల పోటీలు

హాకీ జట్టు మేనేజర్‌గా రవికుమార్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని మైనం పాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పిఈటి తిరుమల శెట్టి రవికుమార్ ఏపీ జూనియర్ పురు షుల హాకీ జట్టు మేనేజర్‌గా నియమితులయ్యారు. ఈ నెల 9వ తేదీ నుంచి 19వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్‌లో నిర్వహించే 14వ హాకీ ఇండియా జూనియర్ పురుషుల జాతీయ టోర్నమెంట్‌లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు రవికుమార్ మేనేజర్‌గా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా హాకీ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఏ సుందరరామిరెడ్డి, అసోసియేషన్ సభ్యులు పి రవి, వై మాధవరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హాకీ ఆంధ్రప్రదేశ్ ఆర్కిటెక్ ఎం నిరంజన్‌రెడ్డి, అధ్యక్షులు చాణిక్యరాజు, కార్యదర్శి హర్షవర్ధన్, ట్రెజరర్ పీటర్ థామస్, హాకీ ప్రకాశం జిల్లా కార్యదర్శి సుందరరామిరెడ్డిలకు రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

హోమియో మందులు పంపిణీ

ప్రజాశక్తి-పీసీపల్లి

మండలంలోని పెదఇర్లపాడు దళిత కాలనీలో ఆదివారం ఉచితంగా హెూమియో మందులను పంపిణీ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో, హెూమియో వైద్య విద్యార్థి ధ్యాన్ చంద్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సీజన్లో వచ్చే చికున్ గున్యా, డెంగ్యూ, మలేరియా లాంటి జ్వరాలు రాకుండా ముందస్తుగా జాగ్రత్త కోసం మందు లు పంపిణీ చేశారు. తొలకరి జల్లులుపడి, పరిసరాలు మొత్తం అపరిశుభ్రంగా ఉండటమే వ్యాధులకు కారణమని అన్నారు. చెత్తాచెదారం రోడ్లమీదకు కొట్టుకు వచ్చి నీరు నిలబడు తోంది. దోమలు కుట్టడం వలన వారం రోజుల నుంచి పది రోజుల్లోపు, జ్వరం, చలి, కీళ్ల నొప్పులు, ఒళ్లు నొప్పులు, శరీరం మొత్తం దద్దుర్లు వస్తాయని అన్నారు. కావున మందులు వాడటం కంటే ముందుగా పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో, కోట పాటి బ్రహ్మయ్య, శీలం సుదర్శనం పోలినేని మాల్యాద్రి, దమ్ము వెంకటేశ్వర్లు, జీ ఏసుదాసు, అత్యాల మోషే తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, వారి కోర్టులో

O.S. No: 250/2020

గాదంశెట్టి రమాదేవి ...... వాది

Vs

నాగుబోయిన నాగభూషణం ...... ప్రతివాది

To

నాగుబోయిన నాగభూషణం
S/o సుబ్బారావు, మేదరమెట్ల,
కొరిశపాడు (మండలం) (బాపట్ల జిల్లా)

పై తెలిపిన దావాలో మీరు ప్రతివాదివైయున్నావు. ఈ దావాలో కోర్టు వారు నీకు పలు పర్యాయములు కోర్టు నోటీసులు పంపించియున్నారు. దానికి సమాధాన పరచ నందున కోర్టు వారు ఈ పత్రిక ప్రకటన ద్వారా నీకు నోటీసు జారీ చేయు నిమిత్తం వాయిదా 11-09-2024 వ తేదికి జారీ చేసియున్నారు. ఆరోజు ఉదయం గం.10.30 ని.లకు నీవు కానీ,నీ వకీల్ ద్వారా కానీ హాజరు కావలసినది. లేనియెడల నీ మీద పరోక్షముగా తీర్పు నిచ్చిదురు. ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 11-9-2024

అద్దంకి ఇట్లు
తేది : 08-09-2024 **గూడాల అంజిరెడ్డి**
వాది తరపున న్యాయవాది

మహారాజరాజశ్రీ ఘనమైన గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S No.15 / 2023

మహమ్మద్ గౌస్ మొహిద్దీన్ **...వాది**

వర్సెస్

మహమ్మద్ ముజీబా **...ప్రతివాది**

టు

మహమ్మద్ ముజీబా, భర్త గౌస్ ముహిద్దీన్, వార్డు నెం.12, విద్యానగర్ వీధి, చీమకుర్తి మున్సిపాలిటీ, ప్రకాశం జిల్లా. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం

పై నెంబరు దావాలోని వాది అయిన మీ భర్తగారు ఎడబాటు మరియు క్రూరత్వం కారణాలు చూపి మీ మధ్య ఉన్న వైవాహిక బందాన్ని రద్దు పరచి విడాకులు మంజూరు చేయమని కోరగా ఘనమైన కోర్టువారు పై నెంబరు దావాను మీకు నోటీసు / సమన్లు కొరకు తే 17.09.2024 దినముకు వాయిదా వేసియున్నారు. కావున మీరు పై తెలిపిన కోర్టులో పై తెలిపిన దావాలో ఉదయం గం॥ 10-30 ని॥లకు ప్రత్యక్షంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలున్న యెడల తెలుపుకోవలసినది. అట్లు కాని యెడల పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు
ఎ.విజయ భాస్కర్, B.Sc., B.L.,
వాది తరపున న్యాయవాది, గూడూరు.

కోర్టు వారి సమనులు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, వారి కోర్టు,అద్దంకి

O.S.NO: 32/2022

కెనరా బ్యాంక్ అద్దంకి బ్రాంచ్ తరపున మేనేజర్ గారు .... వాది

మరియు

షేక్ మస్తాన్ వలి మరొకరు ....ప్రతివాదులు

To

1) షేక్ మస్తాన్‌వలి S/o మస్తాన్,
డోర్ నెంబర్ 2-44, నూర్ భాషా నగర్,
అద్దంకి టౌన్, అద్దంకి (మండలం), బాపట్ల (జిల్లా).
2) షేక్ రఫీ S/o ఖాసిం వలి,
డోర్ నెంబర్ 2-198,మౌలానగర్,
అద్దంకి టౌన్, అద్దంకి (మండలం), బాపట్ల (జిల్లా).

ప్రతి వాదులైన మీపై వాది అయిన కెనరా బ్యాంక్ అద్దంకి వారు తమ బాకీ రాబోట్టుకొనుటకు, మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, వారి కోర్టులో, O.S.No: 32/2022 దావా వేయగా, ప్రతివాదులైన మీకు అనేక పర్యాయములు దావా సమనులు పంపినను తీసుకోనకుండా కాల యాపన చేయుచున్నదున కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమనులు జారీ చేయ మని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున తేది : 17-09-2024న ఉదయం గం: 10-30ని:లకు మీరు స్వయంగా గాని లేక, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసు కొనవలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

వాయిదా తేది : 17.9.2024

అద్దంకి
తేది :07-09-2024 ఇట్లు
నాదెండ్ల దశరథ రామయ్య
వాది తరపు అడ్వకేట్, అద్దంకి
సెల్ : 97014 88099

మహా రాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO.22 OF 2024
O.S.NO. 3 OF 2023

బిట్వీన్ :-
బండి వెంకట నాగ సుధీర్ ..పిటిషనరు / వాది

V/s

కఠారి రామాంజనేయులు (died)వగైరా
.... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To,

R2) కఠారి రాజ్యం
W/o లేటు రామాంజనేయులు,
R3) కఠారి జగదీష్
S/o లేటు రామాంజనేయులు,
R/o Door No. 3-10-15, పోలేరమ్మ గుడి వద్ద,
హరి ప్రసాద్ నగర్,పేరాల - చీరాల, చీరాల మండలం.

పై నంబరు దావాలో చనిపోయిన ప్రతివాది కఠారి రామాంజనేయులు వారసులైన మిమల్ని దావాలో 2 మరియు 3వ ప్రతివాదులుగా చేర్పించమని వారసుల పిటిషన్ దాఖలు చేయగ, సదరు పిటిషనులో మీకు నోటీసు జారీ నిమిత్తం ది 17-9-2024వ తేదీకి వాయిదా వేసినారు. సదరు విషయమై మీకు ఏ విధమైన ఆక్షేపణలుండే ఎడల సదరు వాయిదా రోజున ఉదయం 10:30 నిముష ములకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణను తెలుపుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుమేరకు //

ఇట్లు
పుల్లెల హరిబాబు, బి.ఎ.,ఎల్ఎల్.బి.
అడ్వకేట్ కొత్తపేట,
చీరాల - 523157.
సెల్ : 9948320308

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 443/2019

షేక్ కరీమున్ని ..వాది

వర్సస్

షేక్ సైదమ్మ మరియు వగైరాలు ..ప్రతివాదులు

To

3వ ప్రతివాది చిరునామా

షేక్ మాబున్ని భర్త షబ్బీర్,
నివాసం: తురిమెళ్ళ గ్రామం,
కంభం మండలం, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో ఫ్లయింట్ పరిహారం కోరుచూ వాది దావాను దాఖలు చేసినందున, పై దావాలో నీవు కోర్టుకు హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 11-09-2024వ తేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10.30 నిమిషాలకి నీవు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీపరోక్షమందు దావా విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం: గిద్దలూరు
తేదీ: 08-09-2024 ఇట్లు
శ్రీ బి.డి గిరి,
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్.
వాది తరపు అడ్వకేట్స్,
గిద్దలూరు.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No:344/2023

తమ్మిశెట్టి వీరాంజనేయులు .... వాది

Vs

కుంచాల సురేష్ .... ప్రతివాది

To

కుంచాల సురేష్ తండ్రి ఏడుకొండలు
సంతనూతలపాడు గ్రామం & మండలం
ప్రకాశం జిల్లా.

మీరు వాది వద్ద అప్పు తీసుకుని మీరు వాది పేరున వ్రాయించి ఇచ్చిన ప్రాంసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం వాది శ్రీ కోర్టు వారి నందు పై నెంబరు దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు పై దావాను తేది 10-09-2024 నకు వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదిన ఉదయం గం.10.30ని.లకు మీరు స్వయముగా గాని, లాయరు ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై దావాలో మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 10-09-2024

ఇట్లు
యర్రమోతు రమేష్‌బాబు
అడ్వకేట్, అద్దంకి, బాపట్ల జిల్లా.
సెల్ : 99660 46270

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.118/2019
IN
O.S.195/2013

యన్నం లక్ష్మీరెడ్డి ..డిక్రీహెూల్డర్

ఎదిరి

కుక్కా సుబ్బయ్య .. జె.డి.ఆర్

పై నెంబర్ అమలు అర్జీలో షెడ్యూలు దాఖల ఆస్తిని శ్రీ కోర్టు వారు 13-09-2024వ తేదీన ఉదయం 10:30 గం.ల లగాయితు బహిరంగ వేలము వేయుదురు. సదరు వేలములో సవాలు దారులు పాల్గొని శ్రీ కోర్టు వారి షరతుల మేరకు షెడ్యూలు ఆస్థిని కొనుగోలు చేయవచ్చును.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, గిద్దలూరు సబ్ - డిస్ట్రిక్ట్ లో చేరిన రాచర్ల మండలం, యడవల్లి గ్రామంలో జెడిఆర్ యొక్క హక్కు భుక్త స్వాధీన అనుభవములో వుంటున్న భూమి వివరము:

స.నెం.	పైకి విస్తీర్ణం	
388	**0.95 సెంట్లు**	**మెట్ట భూమి**

హద్దులు :
తూర్పు : కుక్కా అవులక్క భూమి
దక్షిణం : బండ్ల రస్తా
పడమర : మార్కాపురం సుబ్బారెడ్డి వగైరాల భూమి
ఉత్తరం : కుక్కా వీరయ్య మరియు మొర్రి వెంకటేశ్వర్లు గార్ల భూములు

ఈ హద్దులకు లోనైనా ఎ 0.95 సెంట్ల విస్తీర్ణం గల భూమి మాత్రమే.

వేలము తేదీ : 13-09-2024
డి.హెచ్.ఆర్ విలువ రూ : 1,00,000/-
అమీనా విలువ రూ : 1,50,000/-

// కోర్టు వారి అనుమతిన //

స్థలం : గిద్దలూరు
తేదీ : 05-09-2024

ఇట్లు
శ్రీ యస్.వి.నాగేంద్రబాబు,
డి.హెచ్.ఆర్ పరం అడ్వకేట్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 740/2019
IN
O.S.No : 443/2019

షేక్ కరీమున్ని .. పిటిషనర్ / వాది

వర్సస్

షేక్ సైదమ్మ మరియు వగైరాలు
.. రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To,

3వ రెస్పాండెంట్ / ప్రతివాది చిరునామా

షేక్ మాబున్ని భర్త షబ్బీర్,
నివాసం: తురిమెళ్ళ గ్రామం,
కంభం మండలం, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్.

పై నెంబర్ పిటిషన్‌లో పిటిషనర్ / వాది ఇంటెరిమ్ ఇంజంక్షన్ పిటిషన్ పరిహారం కోరుచూ మీ వగైరాలపై ఇంటెరిమ్ ఇంజంక్షన్ పిటిషన్‌ను దాఖలు చేసినందున, సదరు పిటిషన్ లో నీవు పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 11-09-2024 వ తేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10.30నిమిషాలకి నీవు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్ష మందు సదరు పిటిషన్ ను విమర్శించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం: గిద్దలూరు
తేదీ: 08-09-2024 ఇట్లు
శ్రీ బి.డి గిరి,
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్.
పిటిషనర్ / వాది తరపు అడ్వకేట్స్,
గిద్దలూరు.

మహా రాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.NO.21 OF 2024
O.S.NO. 3 OF 2023

బిట్వీన్ :-
బండి వెంకట నాగ సుధీర్ ...పిటిషనరు/వాది

V/S

కఠారి రామాంజనేయులు (died)వగైరా
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To,

R2) కఠారి రాజ్యం
W/o లేటు రామాంజనేయులు,
R3) కఠారి జగదీష్
S/o లేటు రామాంజనేయులు,
R/o Door No. 3-10-15, పోలేరమ్మ గుడి వద్ద,
హరి ప్రసాద్ నగర్,పేరాల - చీరాల, చీరాల మండలం.

పై నంబరు దావాలో చనిపోయిన ప్రతివాది కఠారి రామాంజనేయులు వారసులైన మిమల్ని దావాలో 2 మరియు 3 వ ప్రతి వాదులుగా చేర్పించమని వారసుల పిటిషన్ దాఖలు చేయుటలో జరిగిన abatment ను రద్దు పరచి వారసులు పిటిషనను స్వీకరించమని కోరుచూ పై నెంబరు పిటిషను దాఖలు చేసినారు.సదరు పిటిషను లో మీకు నోటీసు జారీ నిమిత్తం ది: 17-9-2024 వ తేదీకి వాయిదా వేసినారు. సదరు విషయమై మీకు ఏ విధమైన ఆక్షేపణలుండే ఎడల సదరు వాయిదా రోజున ఉదయం 10:30 నిముషములకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణను తెలుపుకొన వలెను.లేని ఎడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుమేరకు //

ఇట్లు
పుల్లెల హరిబాబు, బి.ఎ.,ఎల్ఎల్.బి.
అడ్వకేట్ కొత్తపేట,
చీరాల - 523157.
సెల్ : 9948320308

ప్రజాశక్తి
సోమవారం 9 సెప్టెంబరు 2024

నిమజ్జనం ప్రాంతాల్లో పటిష్టమైన భద్రత

కొత్తపట్నం తీర ప్రాంతంలో ఎస్‌పి పర్యటన

సిబ్బందికి సూచనలిస్తున్న జిల్లా ఎస్‌పి దామోదర్

ప్రజాశక్తి-కొత్తపట్నం

నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర తెలిపారు. వినాయక చవితి ఉత్సవాల అనంతరం విగ్రహాల నిమజ్జనాల దృష్ట్యా జిల్లాలో నిమజ్జనాలు అధికంగా జరిగే కొత్తపట్నం తీర ప్రాంతాలను ఆదివారం ఎస్పీ పోలీసు అధికారులతో కలిసి సందర్శించారు. అక్కడ చేపడుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా సజావుగా సాగిపోయేందుకు వీలుగా తీరంలోని పలు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ప్రత్యేక ఏర్పాట్లపై పోలీసు అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ వినాయక విగ్రహాల నిమజ్జన ప్రక్రియకు పోలీసు శాఖపరంగా అన్ని భద్రత మరియు బందోబస్త్ చర్యలు తీసుకున్నామని, భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పోలీసులతో పాటు మెరైన్ పోలీసులు సేవలందిస్తారని తెలిపారు. గజఈతగాళ్లను నియమించి, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచామన్నారు. నిమజ్జనాలలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా భక్తులు ప్రతిష్ఠించుకున్న విగ్రహాలను కాలువలు, చెరువులు, నదుల వద్ద నిమజ్జనం చేసే ప్రాంతాలను ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు ముందుగానే గుర్తించి, అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈయన ఎస్పీ వెంట ఏఎస్‌పి(అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు టు టౌన్ సిఐ శ్రీనివాసరావు, ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, కొత్తపట్నం ఎస్సై సుధాకర్, మెరైన్ ఎస్సై సుబ్బారావు, సిబ్బంది ఉన్నారు.

తర్లుపాడు ఎస్‌ఐగా రాజ్‌కుమార్

ఎస్‌ఐ రాజ్ కుమార్

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడు ఎస్ఐగా టి.రాజ్ కుమార్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన గుంటూరు జిల్లా పెదనందిపాడులో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఈ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తున్న వేముల సుధాకర్ బదిలీపై కొత్తపట్నం పోలీస్ స్టేషన్‌కి వెళ్లారు. నూతన ఎస్సైకి పోలీస్ సిబ్బంది, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, లక్ష్మక్క పల్లి ప్రధానోపాధ్యాయులు కొసెట్టి వెంకట జగన్ బాబు, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి జనార్ధన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

కంభం చెరువు పరిశీలన

ప్రజాశక్తి - కంభం రూరల్

గణేశ్ నిమజ్జనం సందర్భంగా కంభం చెరువు పరిసర ప్రాంతాలను సిఐ జె.రామకోటయ్య శనివారం పరిశీలించారు. కంభం చెరువు కట్టపై వినాయక విగ్రహాల నిమజ్జనం జరిపే ప్రాంతాలను పరిశీలించి, కంభం ఎస్సై బి.నరసింహారావుకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగే విధంగా చూస్తామన్నారు.

అంతా నిస్తేజం..

(మొదటిపేజీ తరువాయి)

అధికారులకు ఒకటి, రెండు నెలలో పదవీకాలం ముగియనుంది. వాళ్లు సందిగ్ధంలో పడ్డారు. జిల్లా అధికారుల విషయంలో జిల్లా నేతల మధ్య సమన్వయం లేదు.ఈ విషయాలు నలుగురూ కూర్చుని మాట్లాడుకునే పరిస్థితి కూడా లేకుండా పోయింది. బదిలీలు అన్నీపెండింగులో పెట్టారు. వరదలు తగ్గే వరకూ బదిలీలు ముందుకు సాగేలా కనిపించడం లేదు. ఎందుకంటే ప్రభుత్వ యంత్రాంగం మొత్తం, మంత్రులు అందరూ సహాయక చర్యల్లోనే ఉన్నారు.ఇతర ఏ అంశం కూడా ఇపుడు చర్చకు వచ్చేలా లేదు.

స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును మానుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

రైతులకు ఇవ్వనున్న పిఎం కిసాన్ తోపాటు రాష్ట్ర ప్రభుత్వం కొంత సొమ్ము జత చేసి ఇవ్వాలని కోరారు.

ఇనాం, ఎస్టేట్, అగ్రహార భూముల సమస్య పరిష్కరించాలి

పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లోని వివిధ గ్రామాల్లోని ఇనాం, ఎస్టేట్, అగ్రహారం భూముల సమస్యలను పరిష్కరించాలని సమావేశంలో తీర్మానించారు. రాష్ట్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. రైతుల వెబ్ ల్యాండ్, పట్టాదారు పాస్ పుస్తకాలు, సర్వే, వరద సహాయ చర్యలు పూర్తయిన వెంటనే గ్రామ రెవెన్యూ సదసులు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపునేని రామారావు, నాయకులు కందిమళ్ల రాంకోటేశ్వరరావు, లక్కవరం శ్రీనివాసరెడ్డి, వరపర్ల, మార్టూరు, ద్రోణాదుల, ఇంకొల్లు, ఇడుపులపాడు రైతు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి

శానంపూడిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం రాత్రి శింగరాయకొండ మండలం శానంపూడిలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కృషితో దళితులు విదేశాల్లో చదువుకునే విధంగా కూడా చట్టాలు తీసుకొచ్చారన్నారు. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తీసుకొచ్చిన రిజర్వేషన్ల వల్లే తాను ఈ స్థానంలో ఉన్నానన్నారు. శింగరాయకొండ, శానంపూడి మధ్య రోడ్డు అధ్వానంగా తయారు కావడానికి గత ప్రభుత్వమే కారణం అన్నారు. తాను శాసనసభ్యులుగా గతంలో నిధులు మంజూరు చేస్తే ఆ నిధులు ఖర్చు పెట్టలేని విధంగా వైసిపి నాయకులు తయారయ్యారని తెలిపారు. అతి త్వరలోనే శానంపూడి ఎస్సీ కాలనీలో కాలువలతో పాటు శింగరాయకొండకు వచ్చే రోడ్డు నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. గ్రామంలో త్రాగునీటి సమస్య రాకుండా పరిష్కారం చేస్తామన్నారు. శింగరాయకొండ గురుకుల పాఠశాలను రాష్ట్రంలోని పైలెట్‌గా తీసుకొని వచ్చే విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. 3 వేల మందికి డీఎస్సీ కోచింగ్ కూడా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్, డాక్టర్ కసుకుర్తి జగదీష్, రేంజర్ రాజేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గుమాటి రామకృష్ణ, సర్పంచ్ బల్లికుర బ్రహ్మయ్య, కూతల రాజా, పులగూర కృష్ణయ్య, అంబటి కొండలరావు, దాసరి మాలకొండయ్య, పంతగాని రాజేశ్వరరావు, సుదర్శి ప్రసాద్‌రావు, కసుకుర్తి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

లంక గ్రామాలకు పొంచిఉన్న వరద ముప్పు

అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

లంక గ్రామాలకు వరద ముప్పు ప్రమాదం పొంచి ఉన్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి, సచివాలయ అధికారులు, సర్పంచులతో ఆదివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కష్టానదికి 5.5 లక్షల క్యూసెక్కులకు చేరడంతో రివర్ కన్జర్వేటర్ నుంచి రెండవ హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపారు. 3.5 లక్షల క్యూసెక్కులకు పెసర్లంక, ఆవుల వారి పాలెం, గాజుల్లంక మూడు లంక గ్రామాలు నీట మునిగే ప్రమాదం ఉందన్నారు. రెండవ హెచ్చరికతో 13 ఆవాస ప్రాంతాలు నీట మునుగుతాయన్నారు. ఎనిమిది లక్షల దాటితే 24 ఆవాస ప్రాంతాలకు ప్రమాదం పొంచి ఉందన్నారు. ఆ ప్రాంతాలలోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. వినాయక చవితి నిమజ్జనం చేయడానికి నీళ్లలోకి ఎవరు వెళ్లరాదని హెచ్చరించారు. గర్భిణులు, వద్ధులు, బాలింతలు, చిన్నారులు, కేన్సర్, గుండె జబ్బులు ఉన్న వారిని యుద్ధ ప్రాతిపదికన పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. సచివాలయాల ఉద్యోగులు, క్షేత్రస్థాయి ఉద్యోగులు తమకు కేటాయించిన గ్రామాల్లోనే ఉండాలన్నారు. పార్లమెంటులో రూపొందించిన 2005 విపత్తు నిర్వహణ చట్టం 50 సెక్షన్ 55 తక్షణమే అమలులోకి వస్తుందన్నారు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రకార్ జైన్ మాట్లాడుతూ వరద హెచ్చరిక నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. నిత్యావసర సరుకులు సిద్ధం చేయాలని డిఎస్ఓను ఆదేశించారు. బోట్లు సిద్ధంగా ఉంచాలని మత్స్యశాఖ అధికారిని ఆదేశించారు. జనరేటర్ల ఏర్పాటుపై విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిసత్తిబాబు, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మండల, గ్రామ సచివాలయాల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

నీటిలోనే పంటలు

(మొదటిపేజీ తరువాయి)

రకాల పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది. పంటలు వారం రోజులకు పైగా నీటిలోనే ఉన్నాయి. దీంతో జిల్లాలో సమారు 86 వేల ఎకరాల్లో వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లింది. వరికు ఎక్కువగా నష్టం జరిగింది. వరద తాకిడికి ముదురు అరటి తోటలు విరిగి పడిపోయాయి.లేత అరటి తోటలు నీటిలో ఉండి ఉరకెత్తాయి. పసుపు, కంద మురుగిపోయాయి. కొందరు రైతులు అరటి తోటల్లో అంతర పంటగా పసుపు, కంద కూడా సాగు చేశారు. అవి కూడా రైతుల చేతికి అందివచ్చే పరిస్థితి లేదు. లోతట్టు ప్రాంతాల్లోని పంటలు అన్ని చాలా రోజులుగా నీటిలో ఉంటడంతో తీవ్ర నష్టం తప్పదని రైతులు చెబుతున్నారు. విద్యుత్ పునరుద్ధరణ పనులు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళి లంకగ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలకు ఆహార పదార్థాలు,మంచినీరు అందుతున్నాయా లేదా అనే విషయాలపై ఆరా తీస్తున్నారు. ఆధార్, రేషన్ కార్డులు కోల్పోయిన వారికి కూడా నిత్యావసర సరుకులు ఇచ్చేలా కలెక్టర్ ఆదేశాలిచ్చారు.

ట్రాఫిక్ క్లియర చేస్తున్న పోలీసులు

మినీ వ్యాన్‌ను ఢీకొన్న లారీ

వ్యాన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్

గంట శ్రమించి బయటకు తీసిన పోలీసులు

వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

డ్రైవర్‌ను బయటకు తీస్తున్న దృశ్యం

శింగరాయకొండ జాతీయ రహదారి పరిధిలోని హనుమల్ల ఆంజనేయస్వామి బొమ్మ వద్ద రన్‌వే మీద ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. కావలి వైపు నుంచి ఒంగోలు వైపుకు వెళ తున్న వ్యాన్‌ను ఒంగోలు వైపు నుంచి కావలి వైపుకి వెళు తున్న లారీ ఢీకొట్టింది. దీంతో వ్యాన్ నడుపుతున్న డ్రైవర్ కడప జిల్లాకు చెందిన మేక భాస్కర్ రెడ్డి వ్యాన్‌లోనే ఇరుక్కుపోయారు. ఆయనను బయటికి తీసేందుకు 108 వాహనం సిబ్బంది హైవే అంబులెన్స్ సిబ్బంది, హైవే పోలీసులు, శింగరాయకొండ పోలీసులు సుమారు గంటపాటు శ్రమించి బయటకు తీశారు. వ్యాను లోని మిరపకాయ బస్తాలు మొత్తం కింద పడిపోయాయి. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా రాంగ్ రోడ్డులో వచ్చి ఆటోను ఢీకొట్టి తప్పించుకొని వెళుతున్న సమయంలో అక్కడ ఉన్న కొందరు వ్యక్తులు ఆ లారీని పట్టుకున్నారు. సిఐ సిహెచ్ హజరత్తయ్య, ఎస్సై మహేంద్ర ఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వ్యాన్ డ్రైవర్‌ను బయటకు తీశారు. 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు 108 సిబ్బంది తెలిపారు. ఘటనా స్థలాన్ని సందర్శించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జాతీయ రహదారిపై ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా హైవే పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు.

ప్రమాదవశాత్తూ కాలు జారి..

చెరువులో పడి వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-టంగుటూరు

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

టంగుటూరు గ్రామంలోని అరుంధతి నగర్‌కి చెందిన శిఖా అచ్చమ్మ (80) గడ్డి పీకుతూ ప్రమాదవశాత్తూ కాలు జారి ఊర చెరువులో పడి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నాగమల్లేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకొని, గజ ఈతగాళ్ళ సహాయంతో మృతురాలిని చెరువు నుండి బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నల్లగుంట్లలో చోరీ

12 తులాల బంగారం, 20 తులాల వెండి అపహరణ

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామంలో ఎంపీటీసీ వెంకటేశ్వర్లరెడ్డి ఇంటిలో చోరీ జరిగింది. ఆదివారం రాత్రి దొంగలు చొరబడి దొంగలు బీరువా పగలగొట్టి అందులో ఉన్న 12 తులాల బంగారం, 20 తులాల వెండి, రూ.7 వేల నగదును, అలాగే పక్కనే ఉన్న బొద్దు సుబ్బయ్య ఇంట్లో కమ్మలు అపహరించారు. ఫిర్యాదు మేరకు పోలీసులు క్లూస్ టీంను రంగంలోకి దింపి వేలిముద్రలు సేకరిస్తున్నారు.

లంక గ్రామాల్లో యుటిఫ్ బృందం పర్యటన

పోతర్లంకలో తుడిచిన పుస్తకాలను చూపుతున్న బృందం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కృష్ణా నదకి సంభవించిన వరదల కారణంగా భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లోని లంక గ్రామాల్లో ముంపుకు గురై దెబ్బతిన్న పాఠశాలలను యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ బృందం ఆదివారం పరిశీలించారు. భట్టిప్రోలు మండలం పెసర్లంక పాఠశాలల ఆవరణలో వరద తగ్గుముఖం పట్టిన అనంతరం అడుగు లోతుకుపైగా పేరుకుపోయిన బురదలోనే నడుచుకుంటూ పాఠశాలను తనిఖీ చేశారు. కొల్లూరు మండలం పోతార్లంకలో నీట మునిగిన పాఠశాల్లో తడిచిపోయిన పుస్తకాలు, రికార్డులను బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రం అతలా కుతలమైందని అన్నారు. లంక గ్రామాలు పూర్తిగా ముంపుకు గురయ్యాయన్నారు. జరిగిన నష్టాన్ని అధికారులతో అంచనా వేయించి పాఠశాలల పూర్వస్థితికి చర్యలు తీసుకోవాలని కోరారు. భట్టిప్రోలు మండలంలో 6పాఠశాలలు, కొల్లూరు మండలంలో 16పాఠశాలలు, గుంటూరు జిల్లా కొల్లిపర మండలంలో ఐదు పాఠశాలలు వరద నీటిలో మునిగిపోవడంతో 1500మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ మూడు మండలాల్లోని 27 పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, పుస్తకాలు, కోడి గ్రుడ్లు, పాలు, చిక్కిలు, రికార్డులు తడిచిపోయి దెబ్బతిన్నాయని అన్నారు. వీటన్నిటిని ప్రభుత్వమే నూతనంగా మరోసారి మంజూరు చేసి విద్యార్థులకు యూనిఫాంతో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వరద ఉధృతికి దెబ్బతిన్న పాఠశాలలకు మరమ్మత్తులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని కోరారు. వరదల కారణంగా విద్యార్థులకు అంటూ వ్యాధులు రాకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థుల కుటుంబాలకు జీవనోపాధికై చర్యలు చేపట్టాలని కోరారు. యుటిఎఫ్ ప్రచార కమిటీ రాష్ట్ర నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు అడుగుల శ్రీనివాసరావు, జె వినయ్ కుమార్, గుర్రం శాంతారావు, మండల ప్రధాన కార్యదర్శి వి సురేష్ కుమార్, కె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొల్లూరు : యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో యుటిఎఫ్ బృందం మండలంలో ముంపుకు గురైన పాఠశాలను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వలన ఏర్పడిన వరదల్లో గుంటూరు, బాపట్ల జిల్లా కృష్ణా పరివాహక ముంపు పాఠశాలలకు నష్టం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయులుగా తాము చేయాల్సిన సహాయం తాము చేస్తామని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దెబ్బతిన్న పాఠశాలను మరమ్మతులు చేయించి సాధారణ స్థితికి తీసుకొచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ వరదలతో స్కూళ్లలో నీళు నిలబడి అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్షులు జె విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఎవి సుబ్రహ్మణ్యం, వినోద్, బాబు, శాంతారావు, కెవి శ్రీనివాసరావు, పరిశుద్ధరావు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాజేష్, సిఐటియు నాయకులు బొనిగల సుబ్బారావు పాల్గొన్నారు.

కొల్లూరులో పాఠశాలను పరిశీలిస్తున్న యుటిఎఫ్ నాయకులు

సహాయక చర్యల్లో సిఎంతో కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

సీఎం పర్యటనలో కొండయ్య

విజయవాడ వరద బాధిత ప్రాంతమైన వైఎస్ ఆర్ కాలనీ, జక్కంపూడి ప్రాంతాల్లో సహాయక చర్యల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కలిసి ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య పాల్గొన్నారు. భారీ వర్షాలతో విజయవాడలో బుడమేరు కాలువ ప్రాంతంలోని గ్రామాలు వరద నీటిలో మునిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. అక్కడ జరుగుతున్న సహాయక చర్యల్లో ఎంఎల్ఎ కొండయ్య స్వయంగా పాల్గొని సాయం అందిస్తున్నారు. వైఎస్ఆర్కాలనీలో ఆదివారంజరిగిన సీఎం చంద్రబాబు పర్యటనలో ఎంఎల్ఎ కొండయ్య పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయ నిధి సేకరిస్తున్న సిపిఎం నేతలు

సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

ప్రజాశక్తి - మేదరమెట్ల

వరదలకు గురైన విజయవాడ ప్రాంత వరద బాధితులను ఆదుకునేందుకు సిపిఎం ఆధ్వర్యంలో కొరిశపాడులో విరాళాలు ఆదివారం సేకరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం ఆంజనేయులు, పెద్ద సుబ్బారావు, వై రవీంద్రబాబు, మాణిక్యరావు, జయమ్మ, అనసూయమ్మ, వైకుంఠం, వీరాంజనేయులు పాల్గొన్నారు.

దేవరాజును సన్మానిస్తున్న డైరెక్టర్ వెంకన్నబాబు

డాక్టర్ దేవరాజుకు సన్మానం

ప్రజాశక్తి - చీరాల

కీళ్ల పనితీరు సంరక్షించడంలో, కీళ్ల నొప్పిని తగ్గించడంలో, సాధారణ జీవన నాణ్యతను పెంచడంలో రోగులకు ఫిజియోథెరపి ఎంతగానో సహాయపడుతుందని కామాక్షి కేర్ హాస్పిటల్ డైరెక్టర్, ఫిజియోథెరపిస్టు డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని విటల్ నగర్ చైతన్య మనోవికాస కేంద్రంలో డైరెక్టర్ వెంకన్న బాబు అధ్యక్షతన ఆయనను ఘనంగా సన్మానించారు. పిజియోథెరపి ప్రాముఖ్యతను వివరించారు. మనోవికాస కేంద్రం ప్రిన్సిపల్ మాధురిని సన్మానం చేశారు. శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ అందిస్తున్న సహాయ సహకారాలకు ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు రద్దు

ప్రజాశక్తి - వేమూరు

భారీ వర్షాలు, అకాల వరదలకు కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని లంక గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. గ్రామాల్లో రైతులు వేసిన పంటలన్నీ నీట మునిగాయి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో సెప్టెంబర్ 10న అనగా మంగళవారం తన జన్మదిన వేడుకలకు తాను దూరంగా ఉండదల్చుకున్నట్లు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గమనించి కేకులు, స్వీట్లు, పూల దండలు, శాలువాలు, బొకేలు తీసుకు రావద్దని చెప్పారు. ఆరోజు తాను కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని ముంపు గ్రామాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు.

కార్తీక్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

విపత్తు కష్టకాలంలో ఉన్న సమాజానికి కార్తీక్ ఫౌండేషన్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు అన్నారు. కొల్లూరు, భట్టిప్రోలు మండల్లాల్లో పోతర్లాంక, పెద్దలంక, మధ్యగూడెం, చింతమోటు గ్రామాల్లో వరద ముంపుకు గురై ఎంతో మంది నిరాశ్రాయులై కట్టుబట్టలతో పునరావాస కేంద్రానికి వచ్చారు. విపత్తులో ఉన్న బాధితులకు వేమూరు మండలం కోడిపర్రు గ్రామానికి చెందిన కార్తీక్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆహార పదార్థాలు గత ఆరు రోజులుగా అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ విపత్తు కష్టకాలంలో ప్రజలకు మానవత్వంతో నిరంతరం సేవలు చేస్తున్న కార్తీక్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నండూరి కార్తీక్ సామాజిక స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. పకృతి విలయ తాండవం వలన ప్రజలు సర్వం కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మనమంతా సామజిక బాధ్యతతో సహాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్తీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులు, దివ్యాంగులు, పేదలు, వితంతువులు, విద్యార్థులకు

బాధితులకు ఆహారం అందజేస్తున్న కార్తీక్

అద్భుతమైన సేవలు చేస్తున్నారని అన్నారు. అనాథలకు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా విద్యా, వైద్యం, రవాణా భోజన సౌకర్యాలు అందించడం వంటి గొప్ప సేవలు ఒక సామాన్య వ్యక్తి డాక్టర్ నండూరి కార్తీక్ వంటి వ్యక్తులు చేయడం ఎక్కడ చూడలేదనారు. కరోనా క్లిష్టమైన పరిస్థితుల్లో వేలమందికి గొప్ప సేవలు చేసే ఘనత కార్తీక్ ఫౌండేషన్‌కు చెందుతుందని తెలిపారు. కార్తీక్ ఫౌండేషన్ సభ్యులను ఆయనతోపాటు మాజీ ఎంపీపీ మధుసూదన్ అభినందించారు. కార్యక్రమంలో నండూరి సుమన్, చావలి సుందర్, ఆళ్లమూడి భారత్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ రమేష్, మోహనరావు

ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని గంగవరంలో కామ్రేడ్ మంచాల వెంకటరామయ్య, రంగమ్మ కళ్యాణ మండపంలో బిపి, షుగరు వ్యాధుల చికిత్సకు ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. ఈ వైద్యశిభిరంలో 150మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. అనంతరం అవరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. షుగర్ వైద్య నిపుణులు డాక్టర్ మంచాల రమేష్, ఇంకొల్లుకు చెందిన డాక్టర్ సతీష్ ప్రకాష్ ఆధ్వర్యంలో వైద్య బృందం బిపి, షుగర్ పరీక్షలు చేశారు. విశ్రాంత ఉద్యోగి వలేటి మోహనరావు, శాంతమ్మ దంపతులు వారి తండ్రి వలేటి కాంతయ్య, తల్లి జ్ఞాపకార్థం ఆర్థిక చేయూత అందించారు. కరి బాలచందర్, కర్రీ జగన్నాథం పర్యవేక్షణలో వైద్యశిభిరం నిర్వహించారు. కార్యక్రమంలో బొడావుల విజయలక్ష్మి, స్థానిక యువతీ, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జగన్ బురద రాజకీయాలు మానుకోవాలి

ప్రజాశక్తి - వేమూరు

ఎంఎల్ఎ నక్క ఆనందబాబు

బెంగుళూరు ప్యాలెస్‌లో కూర్చుని వరదలపై జగన్ చేస్తున్న బురద రాజకీయం వెగటు పుట్టిస్తోందని శాసన సభ్యులు నక్క ఆనందబాబు పేర్కొన్నారు. వైసీపీ తీరు మారకపోతే జగన్, ఆయన పార్టీ కూడా బుడమేరు బురదలో కొట్టుకుపోవడం ఖాయం అన్నారు. 8 రోజులుగా ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు అండగా నిలబడ్డారని అన్నారు. ప్రభుత్వం సహాయ చర్యలతో ప్రజలు సాంత్వన పొందుతున్నారని అన్నారు. ప్రజలు ప్రభుత్వ చర్యలను మెచ్చుకోవడాన్ని చూడలేని జగన్ విషపు ఆలోచనలతో వికృత ప్రచారం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందని, ప్రతిపక్షమే లేదన్న విషయాన్ని జనం గుర్తించారన్న సంగతిని జగన్ గుర్తించాలని సూచించారు. ప్రజల్లో ఆకలి మంటలు కాదు, ప్రభుత్వ చర్యలతో పరిస్థితులు చక్కబడుతున్నాయనే కడుపుమంట మీ ప్రకటనల్లో కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. పార్టీ ఉనికి కోసం ట్విట్టర్‌లో రెట్టలు మాని, నువ్వు పార్టీ నుంచి విరాళంగా ప్రకటించిన రూ.1కోటి సాయం ఏమైందో చెప్పాలని కోరారు. ఇంకా ఎందుకు ప్రభుత్వానికి జమచేయలేదని ప్రశ్నించారు. ఒక వేళ బాధితులకు ఇచ్చి ఉంటే ఆ వివరాలు ప్రకటించాలని కోరారు. లేదంటే అది కూడా ఫేక్ అని ఒప్పుకుని క్షమాపణ చెప్పమని సూచించారు. చేతనైతే ప్రజలకు సాయం చేయాలి తప్ప ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు సరికాదని హితవు పలికారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఆనందబాబు

వరద హెచ్చరికలతో అప్రమత్తం

ప్రజాశక్తి - కొల్లూరు

ఈపాటికే ముంపు గురై బాధ పడుతున్న ముంపు గ్రామాల ప్రజలు మరల ప్రకాశం బ్యారేజీకి 6లక్షల క్యూసెక్కుల నీరు వస్తుందన్న సమాచారంతో ఆందోళనలో ఉన్నారు. దీనితో శాసన సభ్యులు నక్క ఆనందబాబు ఆయా గ్రామాల్లో పర్యటించారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు సంతమాగులూరు మండల సమావేశం

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండల పరిషత్ సమావేశం హాలులో ఎంపీపీ వై ఎలమంద అధ్యక్షతన సోమవారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం జరుగుతుందని ఎంపిడిఒ జి లక్ష్మీదేవి తెలిపారు. వ్యవసాయం, త్రాగు, సాగునీరు, విద్యుత్, పంచాయతీ రాజ్, ప్రజారోగ్యం, ఆర్‌డబ్ల్యూఎస్, విద్య, ఐసిడిఎస్, వెలుగు, ఉపాధి హామీ, గృహ నిర్మాణం వంటి శాఖలపై సమీక్ష చేయనున్నట్లు తెలిపారు. అధికారులు ఆయా శాఖలకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర నివేదికను అందజేయా లని సూచించారు. అధికారులతోపాటు సర్పంచులు, ఎంపీటీసీలు హాజరు కావాలని కోరారు.

ప్రక్షాళన.. పరిపాలన అవశ్యం..

- ఓఎంసిలో గాడితప్పిన పాలన
- సచివాలయాలలో ఏం జరుగుతుందో అర్థంకాని పరిస్థితి
- వేలాది మంది పనిచేస్తున్నా ప్రజలకు జవాబుదారి తనం కరువే..

ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్

ఓఎంసి కార్యాలయం

కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు నాలుగు నెలలు పూర్యయ్యింది. ప్రజలంతా పెద్దఎత్తున మార్పు కోరుకోవడంతో సర్కారు మారింది. ఇప్పుడు ఒంగోలు నగరపాలక సంస్థలో కూడా ప్రక్షాళన చేపట్టాల్సిన అవసరం వచ్చింది. నిన్నమొన్నటి వరకూ ఉన్న పరిస్థితుల్లో మార్పు తీసుకు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. నగరంలో మార్పును ఆశిస్తున్నారు. ఆదిశగా పనిచేయాల్సిన బాధ్యత అటు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మీద, ఇటు కొత్తగా ఇటీవలే కొలువు దీరిన కమిషనర్ కె.వెంకటేశ్వరరావు మీద ఉంది. నగరపాలక సంస్థను అటు ప్రక్షాళన చేస్తూ, ఇటు పరిపాలనను గాడిలో పెట్టాలని.. ఇప్పుడిదే అవశ్యమని పలువురు చర్చించుకుంటున్నారు.

సచివాలయాలలో ఏం జరుగుతుందో...?

నగరంలో 72 సచివాలయాలు ఉన్నాయి. వాటిల్లో 750 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. సచివాలయాలలో ఎన్నికలకు ముందు, తరువాత ఏం జరుగుతుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఎన్నికలకు ముందు ఎన్నికల పేర ప్రజలకు సేవలందించడం నిలిపేశారు. ఎన్నికల తరువాత ఎలాంటి సేవలందించాలో తెలియక సిబ్బందే హైరానా పడుతున్నారు. సచివాలయాలకు వెలితే ప్రజలకు కనీస సమాధానం అందడం లేదు. నగరంలోని గద్దలగుంట వాటర్ ట్యాంకు సమీప సచివాలయాలంలో రాజీవ్ నగర్‌కు చెందిన లక్ష్మీ అనే మహిళ పింఛను కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇది జరిగి కొన్ని నెలలైంది. ఇప్పుడు ఆ పింఛను స్టేటస్ ఏంటో చెప్పమని రెండు నెలలుగా తిరుగుతుంది. సచివాలయం సిబ్బంది సమాధానం చెప్పకుండా తిప్పుకుంటున్నారు. గతంలో నగరంలో జరిగే నీటి సరఫరా, రేషన్ సరఫరా,ఇతరత్రా ప్రజా సేవల్లో సచివాలయ సిబ్బంది పారదర్శకంగా ఉండేవారు. మీ ప్రాంతానికి ఈసమయంలో నీరు సరఫరా అవుతోంది. ఈరోజు రేషన్ బండి ఇక్కడ ఉంది అని చెప్పేవారు. ఇప్పుడు ఈ రెండు సేవలు దెబ్బతిన్నాయి. నీళ్లు ఎప్పుడొస్తాయో తెలియదు, రేషన్ బండి ఎప్పుడోస్తుందో తెలియదు. ఈసేవలు సచివాలయాల నుంచి ఎందుకు కొనసాగడం లేదు...? పాలకులు మారినా ఈరెండు సేవలు ప్రజలకు అవసరమే కాదా..! వీధిలైట్లు వెలగకపోయినా ఎక్కడ చెప్పుకోవాలో అర్థంకాక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. నిత్యం తాగు నీటి సరఫరాలో వచ్చే మార్పులను తెలియజేసే వారు లేక ప్రజలు అనునిత్యం ఇబ్బందిపడుతున్నారు. 750 మంది ఉద్యోగులు కార్పొరేషన్ చేతిలో ఉన్నా ప్రజలకు జవాయిదారి తనం లేదు.

కార్పొరేషన్ కార్యాలయంలో....

కార్పొరేషన్ కార్యాలయంలోనూ పరిపాలన అస్థవ్యస్తంగా ఉంది. సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. సిటిజన్ చార్ట్ సేవల్లో లోపాలు ఉన్నాయి. కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చేవారికి సరైన సమాధానం దొరక్క ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పనంతా గుమస్తాలమీద పడేసి అధికారులు అవుట్‌డోర్ పేరుతో తిరుగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడ ప్రక్షాళన అటెండెర్ల స్థాయి నుంచే మొదలు పెట్టాల్సి ఉంది. కార్పొరేషన్ కార్యాలయంలో రెగ్యులర్ అటెండర్లు ఉన్నారు. ఆప్కాస్‌లోని కార్మికులను తెచ్చి శానిటేషన్, ఇంజినీరింగ్ సెక్షన్‌లలో అటెండర్‌లుగా పనిచేయిస్తున్నారు. ఇలా 20 మంది వరకు పనిచేస్తున్నారు. అసలు అటెండర్‌లుగా పనిచేయాల్సిన రెగ్యులర్ అటెండర్లు వారి పని వారు చేయకుండా ఆఫీసులో సంతకాలు పెట్టి వెళ్లిపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. ఆఫీసులో మార్పు ఇక్కడ నుంచే మొదలు పెట్టాల్సిన అవసరం ఉంది. ఒక్కో సెక్షన్‌లో అవసరానికి మించి అటెండర్లను ఆప్కాస్ నుంచి తీసుకు వచ్చి విధుల్లో వేయడం పలు విమర్శలకు తావిస్తోంది. ఆఫీసులో రెగ్యులర్ ఉద్యోగుల్లో కొందరు వారి సీట్లలో ఎప్పుడు ఉంటారో, ఎప్పుడు ఉండరో...? అస్సలు వారు చేస్తున్న పని ఏంటనే దానిమీద పర్యవేక్షణ లేదు. ఉద్యోగుల విధుల్లో సమయపాలన ఉండటం లేదు. వీరి పనులను పర్యవేక్షించాల్సిన మేనేజర్ పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శ ఉంది.

శానిటేషన్ వర్కర్ల విషయంలోనూ...!

నగరంలో 681 మంది శానిటేషన్ వర్కర్లుగా పనిచేస్తున్నారు. వీరంతా ఐదు పారిశుధ్య డివిజన్లుగా విడిపోయి పారిశుధ్య పనులు చేస్తున్నారు. వీరిలో పనిచేసేవారి కంటే పెత్తనం చేసేవారే ఎక్కువగా ఉన్నారనే విమర్శ ఉంది. దాదాపు 70 మంది శానిటరీ మేస్త్రీల పేరుతో పైపై పనులు చేస్తున్నారు. సచివాలయాల నుంచి ఏ సచివాయానికి ఆసచివాయంలో శానిటరీ పనిని పర్యవేక్షించేందుకు శానిటేషన్ అండ్ ఎన్విరాన్ మెంట్ సెక్రటరీ ఉన్నారు. అలాంటప్పుడు 70 మంది కార్మికులను శానిటరి మేస్త్రీలుగా ఉపయోగించాల్సిన అవసరం ఏంటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. శానిటరీ మేస్త్రీలుగా చెప్పుకునే వాళ్లు వారి పనులు చేయకుండా నాయకుల ఇళ్లలోనూ, నాయకుల వద్ద చేరి కార్మికుల మీద పెత్తనాలు చేస్తున్నారనే విమర్శ ఉంది. మున్సిపల్ వర్కర్లలోనూ కొంతమందిని నేతలు ఇళ్లలో పనిచేయిస్తున్నారు. అంతా చూస్తే రోజువారి వీధుల్లో చెత్త తీసేవారు, కాల్వలు శుభ్రం చేసేవారు 500 మంది కూడా ఉండటం లేదని ఆశాఖలోనే చర్చ జరుగుతోంది. కార్మికుల మస్టర్ల విషయంలోనూ గోల్‌మాల్ జరుగుతుందనే విమర్శ బలంగా ఉంది.పారిశుధ్య విభాగంలో ఉన్న లోపాలను సరిచేయాల్సిన అవసరం ఉంది.

అవినీతి అంతా ఇంతా కాదయా...!

ఇక కార్పొరేషన్ కార్యాలంలో అవినీతికి అడ్డుఅదుపు లేకుండా పోయింది. ఉద్యోగుల దోపిడీ ఎక్కువగా ఉంది. ప్రత్యేకించి రెవెన్యూ సెక్షన్‌లో ఆర్‌ఐలు చేసే దోపిడీపై నిత్యం ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. ఇక్కడ పనిచేసే ఆర్‌ఐలు ఎవరూ రెగ్యులర్ ఆర్‌ఐలు కాదు. గుమస్తా స్థాయి ఉన్నవారినే ఇన్‌ఛార్జి ఆర్‌ఐలుగా నియమించారు. వారు ఏదో ఒక కార్పొరేటర్ అండతోనో, లేక పాలకవర్గ పెద్దల అండతోనే దరఖాస్తుదారుల నుంచి పెద్ద ఎత్తున దోచేస్తున్నారు. ఈ ఆనవాయితీ ఏళ్లతరబడి ఉన్నా నేతలు, ఉన్నతస్థాయిలో అధికారులు పట్టించుకోవడం లేదు. టౌన్‌ప్లానింగ్ సెక్షన్, ఇంజినీరింగ్ సెక్షన్‌లలోనూ వివిధ హోదాలలో అవినీతి కొనసాగుతోంది.

నేడు 'మీకోసం' రద్దు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రతి సోమవారం కలెక్టర్, డివిజన్, మండల స్థాయిల్లో నిర్వహించే 'మీకోసం' కార్యక్రమాన్ని సోమవారం తాత్కాలికంగా రద్దు చేసినటు కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. వరద సహాయక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో అధికారులు, సిబ్బంది విజయవాడ వెళ్లారని, ఈ నేపథ్యంలో 'మీకోసం' కార్యక్రమాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. దూర ప్రాంతాల నుంచి ఎవరూ ఒంగోలు రావద్దని కలెక్టర్ సూచించారు.

నిధుల వినియోగానికి అనుమతులు ఇవ్వండి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసి రెండు వారాలైనప్పటికీ, వాటి వినియోగానికి రాష్ట్రప్రభుత్వం నేటివరకూ అనుమతులు లేదని,తక్షణమే ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి అనుమతులు ఇవ్వాలని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి. వీర భద్రాచారి కోరారు. ఆదివారం నిర్వహించిన సర్పంచుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. చేసిన పనులకు బిల్లుల చెల్లింపులో జాప్యం ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఇంజినీరింగ్ అధికారులు బిల్లుల చెల్లింపులుకు రికార్డుల తయారీలో నిర్లక్ష్యం విడనాడి చేసిన పనులకు ఎంబుక్‌లు చేయాలన్నారు. పంచాయతీరాజ్. గ్రామీణాభివద్ధి, తాగునీరు శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ పంచాయతీల బలోపేతానికి చేస్తున్న కషి అభినందనీయమన్నారు. విజయవాడ వరద బాధితులకు సహాయంగా సర్పంచుల ఒక నెల గౌరవవేతనం ఇచ్చేందుకు నిర్ణయించిన పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవిబి.రాజేంద్ర ప్రసాద్ నిర్ణయాన్ని సమర్ధిస్తూతీర్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు మన్నం శ్రీనివాస్, బి.రాముయాదవ్, శ్రీనివాసరెడ్డి, మోహన్, ప్రసాద్, రామిరెడ్డి,నాగేశ్వరరావు, యోహాను పాల్గొన్నారు.

వినాయక చవితి సందర్భంగా కొప్పోలు గ్రామంలో పూజలు నిర్వహిస్తున్న చిన్నారులు ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

రెవెన్యూ ఉద్యోగుల సేవలు అభినందనీయం : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

వరద బాధితులకు రెవెన్యూ ఉద్యోగుల అందించిన సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎపి రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఒకరోజు వేతనం విరాళంగా ఇచ్చారు. అదేవిధంగా ఐదు ట్రక్కులలో దుప్పట్లు, వివిధ రకాల పచ్చళ్ళు, నిత్యావసర సరుకులు, మినరల్ వాటర్ బాటిళ్లు అందజేశారు. వరద బాధితుల కోసం నిత్యావసర సరుకులు తీసుకెళ్తున్న వాహనాలను జిల్లా కలెక్టర్ వెంకట మురళి కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద జెండా ఊపి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తు నిర్వహణపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేసినట్లు తెలిపారు. సిఎం మార్గదర్శకాలు, స్ఫూర్తితో ఎలాంటి మరణాలు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. రెండు పశువుల మినహా జీవాల మరణాలు కూడా జరగలేదన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రాత్రి పగలు తేడా లేకుండా భారీ వర్షం, వరదకు దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించారన్నారు. అన్ని వ్యవస్థలకు సూచనలు చేశారన్నారు. సమగ్ర ప్రణాళికతో జిల్లా యంత్రాంగం, వ్యవస్థలన్నీ అవిశ్రాంతంగా పనిచేయడంతో నష్టాలను అరికట్టగలిగామన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి నుంచి అటెండర్ వరకు అన్ని స్థాయిలో ఉద్యోగులు చాలా బాగా పనిచేశారన్నారు. తహశీలార్ల సేవలు అభినందనీయమన్నారు. పంటలకు భారీగా నష్టం వాటిల్లిందన్నారు. బాపట్ల, రేపల్లె ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసినప్పటికీ సహాయక చర్యలు చేపట్టామన్నారు. వరద బాధితులకు బ్లాంకెట్స్, వస్త్రాలు పంపుతున్నట్లు చీరాల ఎమ్మెల్యే ఎంఎం.మాలకొండయ్య ఫోన్ ద్వారా తెలిపారని వివరించారు. వరదలకు నష్టం వాటిల్లిన లంక గ్రామాలలోని 24 ఆవాస ప్రాంతాల ప్రజలకు దాతలు ఇచ్చిన సహాయాన్ని సమానంగా అందించడానికి డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమార్‌నిను పర్యవేక్షణ అధికారిగా నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు, జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి ఓంకార్, మహిళా రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఛైర్మన్ పి. రజిని, ప్రధాన కార్యదర్శి షేక్ హజ్రాబేగం పాల్గొన్నారు. ఏపీ రెవెన్యూ మహిళా ఉద్యోగుల సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కేకు కట్ చేశారు.

నిత్యావసర సరుకుల వాహనాలను ప్రారంభిస్తున్న కలెక్టర్

నిత్యావసర సరుకులు పంపిణీ

బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంకు చెందిన కేర్ యోగ నాచరోపతి, మెడికల్ కాలేజ్ ఫౌండర్ రాధాకష్ణ రాజు వరద బాధితుల కోసం 25 టన్నుల నిత్యావసర సరుకులు పంపారు. జిల్లా లోని లంకగ్రామాల ప్రజల కోసం పంపుతున్న నిత్యావసర సరుకుల వాహనాలకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు జెండా ఊపి సరుకులు పంపించారు.

పశువుల దాణా పంపిణీ

బాపట్ల జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరదల్లో మేత లేక ఇబ్బందులు పడుతున్న పశువులకు దాణా పంపారు. . జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశాల మేరకు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులందరూ కలిసి సుమారు రూ.15 లక్షల విలువైన తౌడువును లంక గ్రామాలకు పంపారు.

వరద బాధితుల సహాయార్థం సిఎం చంద్రబాబు నాయుడుకు విరాళం అందజేస్తున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

వరదబాధితుల సహాయార్థం సిఎం చంద్రబాబు నాయుడుకు విరాళం అందజేస్తున్న ఒంగోలులోని శ్రీహర్షిణీ విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్

అవార్డు అందుకుంటున్న పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి

పుట్టంరాజుకు నంది పురస్కారం

ప్రజాశక్తి - అద్దంకి

సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి సందర్భంగా తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో అభిలాషా హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో విద్యా రంగంలో చేసిన విశిష్ట సేవలకు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తికి నంది పురస్కారం అందజేశారు. సభలో ప్రొఫెసర్ సిహెచ్ అప్పారావు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి ఉమ, పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం విసి భూమన్న, టిటిడి మాజీ డైరక్టర్ బిఎస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ అభిలాషా హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ బాధ్యులు టి యోగీష్, వ్యవస్థాపకురాలు, అధ్యక్షురాలు డాక్టర్ ఎస్ సరోజమ్మ, ఖాదర్ భాషా, కె విజిత ఉపాధ్యాయుల పాత్రను కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవ ప్రాధాన్యత వివరించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు స్మరించుకున్నారు. విద్యావేత్తగా, పండితునిగా, భారత తొలి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా సేవలు అందించారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల ఆయనకు గల గౌరవం, అంకితభావం ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడానికి ప్రధాన కారణం అన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు అన్నదానం

వికలాంగులకు అన్నదానం

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కురిచేటి వెంకటసుబ్బారావు (చిన్ని) వారి అలేఖ్య జ్ఞాపకార్ధం పట్టణంలోని చైతన్య బధిరుల పాఠశాల్లో దివ్యాంగ విద్యార్థులకు ఆదివారం అన్నదానం ఏర్పాటు చేశారు. దైవసమానులైన దివ్యాంగ విద్యార్థులకు అన్నదానం చేయడం ఎంతో అభినందించ వలసిన విషయమని కురిచేటి వెంకటసుబ్బారావుని రోటరీ అధ్యక్షులు వీరయ్య అభినందించారు. రోటరీ కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అద్దంకి లేవిప్రసాద్, సందిరెడ్డి శ్రీనివాసరావు, అళహరి హరి ప్రసాద్, అన్నంగి సుబ్బారావు, అంజాద్ భాషా, తమ్మన శ్రీనివాసరావు, కురిచేటి సుబ్బారావు (చిన్ని), పాఠశాల హెచ్ఎం పూనూరి ఆరోగ్యం, ఉపాధ్యాయుడు సురేంద్ర పాల్గొన్నారు.

టోల్ గేట్ ను పారంభిస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

వాడరేవు వద్ద టోల్ గేట్ ప్రారంభం

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని వాడరేవులో నూతనంగా ఏర్పాటు చేసిన టోల్ గేట్‌ను ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక ప్రాంతమైన వాడరేవు తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ పర్యాటకులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తామన్నారు. పర్యాటకులకు సదుపాయాలు కల్పించేందుకు పలు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టోల్ గేట్ ద్వారా పంచాయతీ అభివృద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు దుస్తులు సమకూర్చిన యుటిఎఫ్

జెండా ఊపి ప్రారంభిస్తున్న యుటిఎఫ్ నాయకులు బిక్షాలు

ప్రజాశక్తి - చీరాల

భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన విజయవాడ, భట్టిప్రోలు, కొల్లూరు, రేపల్లె ప్రాంతాల్లో నిరాశ్రయులైన బాధితులను ఆదుకోవటం అందరి బాధ్యతని యుటీఎఫ్ నాయకులు అన్నారు. బాధితులకు తమ వంతుగా సహాయం చేసేందుకు యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జే వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు సూచనలతో యుటిఎఫ్ చీరాల బాధ్యులు తీసుకున్న ఆలోచన ఎంతోమంది ఉపాధ్యాయులను కదిలించిందని బిక్షాలు బాబు అన్నారు. తమ ఇంటిలోని దుస్తులను స్వచ్ఛందంగా యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంకు చేర్చారని అన్నారు. పిల్లలు, పెద్దలకు వేరు చేసి వాటిని విడివిడిగా ప్యాక్ చేసి యుటిఎఫ్ నాయకత్వం సూచించిన భట్టిప్రోలకు రవాణా చేశారు. బట్టలలోడుతో వెళుతున్న వాహనాన్ని యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు బిక్షాలు బాబు జెండా ఊపి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి సురేష్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి సీతా రామరాజు, చీరాల పట్టణ అధ్యక్షులు సిహెచ్ వెలుగొండారెడ్డి, ఎన్ రాజేష్, సయ్యద్ జానీభాష, కుర్ర శ్రీనివాసరావు, చీరాల రూరల్ అధ్యక్షులు శ్రీనివాసులు, మల్లేశ్వరరావు, శ్రీరాం శ్రీనివాసరావు, జాగర్లమూడి వెంకటేశ్వర్లు, కారంచేడు అధ్యక్షులు అంకిరెడ్డి శ్రీనివాసరావు, భవాని ప్రసాద్, శ్రీమన్నారాయణ, ఫణి సత్యనారాయణ, జెవివి రాష్ట్ర కార్యదర్శి కురా రామారావు పాల్గొన్నారు. భట్టిప్రోలు మండలంలోని యుటిఎఫ్ బాధ్యులు వాటిని స్వీకరించి అవసరమైన పేదలకు పంపిణీ చేయనున్నారు.

కర్లపాలెం : వరద బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కోరారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయం నుండి వరద బాదితుల సహాయార్థం పంపిణీకి సిద్ధం చేసిన బియ్యం వాహనాలను ఆయన ఊపి ప్రారంభించారు. కలెక్టర్ వెంకట మురళీ కృష్ణ, శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు సూచనల మేరకు ఎపిఎం శ్రీనివాసులురెడ్డి అధ్యక్షత వహించారు. వరద బాదితుల సహాయం దైవసేవతో సమానమని అన్నారు. రేపల్లె మండలంలోని రావి అనంతవరంలోని 60ఎస్టీ కుటుం బాలకు, పల్లిపాలెంలోని 127 బిసి పల్లెకారుల కుటుంభా లు కలిసి 187 కుటుంబాలకు బిపిటి రూ.1,12లక్షల విలువ చేసే బియ్యాన్ని పంపిణీకి సేకరించి మండల సమాఖ్య విఓఏలు, వెలుగు సిబ్బంది, యూనియన్ బ్యాంకు, చైతన్య గోదావరి బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ సిబ్బంది 1870కేజీల బియ్యం అందించటం సంతోషం అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు మురళీకృష్ణ, రత్నజ్యోతి, మానస, బాపట్ల ఏరియా కో ఆర్డినేటర్ ఉసురుపాటి సుబ్బారావు, సిసి శివకోటేశ్వరరావు, అకౌంటెంట్ లక్ష్మి, విఓఎ శివపార్వతి, మార్తమ్మ, మంజుల, లక్ష్మి పాల్గొన్నారు.

కర్లపాలెంలో వాహనానికి జెండా ఊపుతున్న ఎంఎల్ఎ

బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

నిత్యవసరాలు పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలో వరద ముంపుకు గురైన తోకలవాని పాలెం, తురకపాలెం గ్రామాల్లోని బాధితులకు రోటరీ ప్రతినిధులు బియ్యం, చింతపండు, ఉల్లిపాయలు, నూనె, సబ్బులు, బిస్కెట్స్, గోధుమరవ్వ, గోధుమ పిండి, కారం, సాల్ట్ రోటరీ క్లబ్ ప్రతినిధులు సర్పంచ్ టి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ ముంపు గ్రామాలను ఆదుకున్న రోటరీ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు.

నగరం : మండలంలోని పెనుమూడి, పల్లెపాలెంలో వరద ముంపుకు గురైన బాధితులకు గుంటూరు అర్బన్ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణి ఆదివారం పంపిణీ చేశారు. రెవెన్యూ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ వరద బాధితులకు తమ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. సమ్మెట కోటేశ్వరరావు, మురళీధరరావు, దాసరి వెంకటరావు, చెన్ను శ్రీనివాసరావు, సాంబశివరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : బెంగళూరుకు చెందిన సెయింట్ క్లారేట్ మిషనరీ ఫాదర్ జాన్, ఫాదర్ సబ్ జార్జ్, ఫాదర్ సిబి సహకారంతో ఓలేరు, జువ్వలపాలెం గ్రామాల్లో 750 కుటుంబాలకు 12కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ నూనె, కేజీ ఉల్లిపాయలు, కేజీ పంచదార, కేజీ గోధుమపిండి, పేస్ట్, సబ్బులు, కారం, పసుపు, బిస్కెట్ ప్యాకెట్, దుప్పట్లు కలిపి 16రకాల నిత్యవసర సరుకుల స్థానిక ఆర్‌సిఎం చర్చ్ ఫాదర్ రవి, ఫాదర్ మార్టిన్, ఫాదర్ జైపాల్ ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ చేశారు.

రేపల్లె : బొబ్బర్లంకలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముంపుకు గురైన బాధితులకు దుప్పట్లు, నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు సంఘం అధ్యక్షులు కాలేపల్లి ఈశ్వరబాబు తెలిపారు. మట్టుపల్లి సుబ్బారావు, కాలేపల్లి ఈశ్వర బాబు, తడికిమళ్ళ బలరామ శ్రీను బాబు (బాలు), తూనుగుంట్ల రాజేష్, సుగ్గుల సుదర్శనం, వేముల శ్రీనివాసరావు, కె పూర్ణచంద్రరావు, సత్యనారాయణ, కోటేశ్వరరావు, రాజేష్ పాల్గొన్నారు.

నగరంలో దుప్పట్లు, సరుకులు అందజేస్తున్న శివప్రసాద్

భట్టిప్రోలులో బాధితులకు సాయం అందజేస్తున్న ఫాదర్

వినాయక ఉత్సవాల్లో అపశ్రుతి

ప్రజాశక్తి - చీరాల

వినాయక ఉత్సవాల్లో బాణాసంచా పేలిన ప్రమాదంలో ముగ్గురు చిన్నారులకు గాయాలైన సంఘటన వేటపాలెం మండలం రామాపురంలో ఆదివారం చోటు చేసుకుంది. వినాయక చవితి సందర్భంగా రామాపురంలో ఏర్పాటు చేసిన వినాయక పండపంలో పూజలకు టిడిపి వర్గీయలు ఎంఎల్ఎ కొండయ్యను ఆహ్వానించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు పూజలకు హాజరయ్యేందుకు ఎంఎల్ఎ గ్రామానికి చేరుకున్నారు. అదే గ్రామంలో మరో వర్గానికి చెందిన వ్యక్తులు వినాయక నిమజ్జనం చేసుకొని తీరం వెంట రోడ్డుపైకి వచ్చారు. ఎంఎల్ఎ కొండయ్య అదే సమయంకు అక్కడకు చేరుకోవటంతో టిడిపి కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల్లో పాల్గొనేందుకు వినాయక విగ్రహం వద్దకు ఎంఎల్ఎ చేరుకున్నారు. అదే సమయంలో రోడ్డుపైన గ్రామ ప్రజలందరు చేరుకొని ఉన్నారు. దింతో కాల్చిన బాణాసంచా ప్రమాదవశాత్తు పలువురిని తగిలింది. అక్కడే ఉన్న 6వ తరగతి విద్యార్థిని వాయుల యమున, 5వ తరగతి చదువుతున్న కె అనురాధ, కె లాస్య స్వల్పంగా గాయపడ్డారు. వెంటనే స్పందించిన పోలీసులు స్థానికుల సహాయంతో 108 వాహనంలో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ముగ్గురు బాలికలకు చికిత్స అందిస్తున్నారు. గ్రామంలో రెండు వర్గాలుగా ఉన్నాయని, ఉద్దేశపూర్వకంగానే కొందరు వ్యక్తులు బాణాసంచా కాల్చి తమపైకి వేశారని గ్రామస్థులు ఆరోపించారు. జరిగిన విషయంపై చికిత్స పొందుతున్న విద్యార్థులు, బాధితులతో రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ మాట్లాడారు. ఔట్ పోస్ట్ పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు.

రామయ్య మృతదేహం మెడికల్ కాలేజీకి బహూకరణ

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి చుండూరి రామయ్య భౌతికకాయాన్ని ఆయన కోరిక మేరకు ప్రభుత్వ మెడికల్ వైద్యశాలకు బహుకరణగా ఆదివారం అందించారు. చుండూరి రామయ్య పంచాయతీ రాజ్ కార్యాలయ శాఖలో సూపర్డెంట్‌గా ఉద్యోగ విరమణ చేశారు. మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన ఆయన రామాంజ మతస్తుడిగా కొనసాగారు. ఆ మతానికి సంబంధించిన వివాహాలు, అశుభకార్యాలు నిర్వహించిన సంఘటనలు ఉన్నాయి. కొంతకాలం ఇంకొల్లులో ఉంటూ స్థానిక ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో షెడ్డు నిర్మాణానికి రూ.1.10లక్షలు ప్రయాణికుల సౌకర్యార్థం విరాళం ఇచ్చాడు. విధి నిర్వహణలోను మంచి పేరు, ప్రఖ్యాతలు సంపాదించాడు. శనివారం రాత్రి గుండిపోటుతో ఆకస్మికంగా మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

కాలువలో దిగి ఊపిరాడక వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నగరం

మండలంలోని చిలకలవారిపాలెం కాలువలో కలువ పూల కోసం దిగి ఊపిరాడక ఒక వ్యక్తి మృతి చెందాడు. మృతుడు రేపల్లె గ్రామానికి చెందిన కోలుసు సుబ్బారావుగా స్థానికులు గుర్తించారు. పట్టణంలోని 27వ వార్డు నివాసిగా పోలీసులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు కలువ పూల కోసం కాలువలో దిగాదని, ఊపిరాడకపోవడంతో మృతి చెందాడని తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహన్ని వెలికితీశారు. పోస్టు మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బండ్ల భార్గవ్ తెలిపారు.

మద్యం విక్రేత అరెస్ట్

ప్రజాశక్తి - వేటపాలెం

గుట్టు చప్పుడు కాకుండా మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేటపాలెం, నాయనపల్లి ఏరియాలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు చెప్పారు.

జనసేన ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వేమూరు

వర్షాల వలన ముంపు గురైన 400 గ్రామాలకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గ్రామానికి రూ.లక్ష చొప్పున ప్రకటించిన సాయం సోమవారం అందించనున్నట్లు జనసేన జిల్లా కార్యదర్శి సోమరౌతు అనూరాధ ఆదివారం తెలిపారు. మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో భట్టిప్రోలు, కొల్లూరు, రేపల్లె, కొల్లిపర, కాకుమాను, తెనాలి మండలాలకు తెనాలి పార్టీ ఆఫీస్ పక్కనున్న కళ్యాణ మండపంలో అందిస్తారని తెలిపారు.

వరద బాధితులకు అండగా ముప్పవరం బృందం

చపాతీలు, వాటర్ బాటిల్స్, దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

సాయం చేయాలనే గుణం ఉండాలే కానీ, దానికి పేదరికం అడ్డు కాదని నిరూపించాడు ముప్పవరం గ్రామానికి చెందిన కారు డ్రైవర్ పర్చూరి రామకృష్ణ. ఎవరైనా ఆపదలో ఉంటే ఆదుకోవాలనే తపన అతనిలో ఉంది. ఆ ఆలోచనకు తోడు తన స్నేహితుడు పోతుకుచ్చి సునీల్ సహకారంతో విజయవంతంగా ఆ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడు. ముప్పవరం గ్రామానికి చెందిన రామకృష్ణ కారు డ్రైవర్‌గా పనిచేస్తూనే మ్యారేజ్ లింక్స్ కూడా నడుపుతున్నాడు. అతనికి వచ్చే కొద్దిపాటి ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తూ కష్టాల్లో ఉండే వారిని ఆదుకునేందుకు కృషి చేస్తున్నాడు. అందుకు స్థానికులు పూర్తిస్థాయిలో ఆయనకు సహకారం అందిస్తున్నారు. ఆ సహకారంతోనే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విజయవాడలో నీటమునిగిన బాధితులు తినటానికి తిండి, త్రాగటానికి మంచి నీరు దొరక్క, కట్టుకునేందుకు బట్టలు లేక ఇబ్బంది పడే వారిని చూసి తన స్నేహితుడు సునీల్ సహకారంతో ఆదుకునేందుకు సహకరించాలని గ్రామంలోని కొద్దిమందిని కోరారు. అది ఆ నోట ఈ నోట పడి గ్రామస్తులు వారే స్వయంగా ఆర్థిక సహాయాన్ని, బట్టలను అందించారు. రూ.30వేల ఖర్చుతో 4500చపాతీలు, మంచినీటి బాటిల్స్, బట్టలు తీసుకొని పదిమంది మిత్రులను కలుపుకొని రెండు ఆటోల్లో విజయవాడ వెళ్లాడు. అక్కడ ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి సరికొండ అనిల్ కుమార్ సహకారంతో సింగ్ నగర్‌లోని పేదలకు చపాతిలు, వాటర్ బాటిల్స్, బట్టలు పంచిపెట్టారు. భోజనమైతే ఎక్కువ సేపు నిలువ ఉండదనే కారణంతో చపాతీలైతే రెండు రోజులైనా తినవచ్చని చపాతీలు తీసుకువెళ్లామని పర్చూరి రామకృష్ణ, సునీల్ తెలిపారు. చపాతీలు తయారు చేయడంలో స్థానికంగా మహిళలు, యువకులు పనిచేశారని వారి సహాయం ఎన్నటికీ మర్చిపోలేమని తెలిపారు. అద్దంకికి చెందిన నవయుగ స్వీట్స్ యజమాని పిండిని కలిపి ఇచ్చినట్లు తెలిపారు. ఈనెల 5న విజయవాడలో పంపిణీ చేసినట్లు తెలిపారు. నీటిలోనే జీవిస్తూ ఆహారం కోసం అలమటిస్తున్న ఆ ప్రజలను, వారి కష్టాలను చూడలేకపోయామని చెప్పారు. ఆటోలో తీసుకెళ్లిన చపాతీలు, వాటర్ బాటిల్స్‌ను సింగ్ నగర్‌లోని పేదలకు పంపిణీ చేశామని చెప్పారు. బట్టలు అవసరమైన వారికి అందజేశామని అన్నారు. గతంలో కరోనా సమయంలో కూడా రాష్ట్రంలో ఉన్న ఇతర రాష్ట్ర కార్మికులను వారి ప్రాంతాలకు వెళ్లేందుకు రెండు ఆటోలు పెట్టి రామకృష్ణ ఉచితంగా తరలించారు. అంతే కాకుండా జాతీయ రహదారిపై నడిచి వెళ్లే కార్మికులకు స్థానికుల ఆర్థిక సహకారంతో భోజనాలు అందించారు. అప్పుడు కూడా యువకులు, మహిళలు సహకరించినట్లు తెలిపారు. ముప్పవరం గ్రామానికి చెందిన యశ్విని అనే బాలికకు బ్రెయిన్ ట్యూమర్ రావడంతో వైద్య ఖర్చుల కోసం గ్రామంలో రూ.2.15 లక్షలు వసూలు చేసి ఆమెకు ఆర్థికంగా సహకరించారు. విజయవాడలోని వరద బాధితులకు చపాతీలు, మంచినీళ్ల, బట్టలు అందించిన రామకృష్ణ బృందాన్ని గ్రామస్తులు అభినందించారు.

విజయవాడలో చపాతిలు, వాటర్ బాటిల్స్, దస్తులు పంపిణీ చేస్తున్న రామకృష్ణ బృంధం

ఎంపీని సత్కరిస్తున్న మునగపాటి వెంకటేశ్వరరావు

అన్నదానాన్ని ప్రారంభించిన ఎంపీ

ప్రజాశక్తి - వేటపాలెం

అన్నదాన ప్రసాద వితరణను బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, శిరీష దంపతులు ఆదివారం ప్రారంభించారు. మండలంలోని దేశాయిపేట పంచాయతీ ఆమోదగిరి పట్నంలో వినాయక చవితి మండపాన్ని సతీసమేతంగా ఎంపి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదం వితరణ చేశారు. తెలుగుదేశం సీనియర్ నాయకులు మునగపాటి వెంకటేశ్వరరావు ఎంపీని శాలువతో సత్కరించారు. తెలుగుదేశం సీనియర్ నాయకురాలు సజ్జ హేమలత, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పొలాలను పరిశీలిస్తున్న మంత్రి అనగాని శివప్రసాద్

పొలాల్లో తగ్గని నీటి ప్రవాహం

ప్రజాశక్తి - చెరుకుపల్లి

వర్షాలు పడి పది రోజులైనా మండలంలోని అధిక విస్తీర్ణంలో పొలాలు చెరువులను, బాడవ పొలాలు పెద్దపెద్ద చెరువులుగా సుదూర విస్తీర్ణంలో సముద్రాన్ని తలపిస్తున్నాయి. గూడవల్లి, పాంచాలవరం వెళ్లే రహదారిలో కాలువకు అధిక సంఖ్యలో నీరు వచ్చే గండి పడింది. అమర్తలూరులోని మురుగు నీరు చెరుకుపల్లి పొలాలకు అధికంగా వచ్చి చేరడంతో పొలాల్లో 3నుండి 4అడుగుల లోతు వరకు నిల్వ ఉన్నాయి. పూర్తిగా కుళ్ళిపోయిన దశలో ఉండగా మరలా నాట్లు వేసే పరిస్థితిలు కనబడడం లేదు. మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ బాడవ పొలాలను ఆదివారం పరిశీలించారు. రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అందుబాటులో ఉండాలని, సమస్యలు వస్తే వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు.

వినాయక ఉత్సవాల్లో అన్నదానం

ప్రజాశక్తి- సంతమాగులూరు

మండలంలో వినాయక చవితి 2వ రోజైన ఆదివారం పుట్టావారిపాలెం, ఏల్చూరు, వెల్లలచెరువు, కుందుర్రు, సంతమాగులూరు గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కోలాటాలు, భజనల వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. 20గ్రామాల్లో 76వినాయక విగ్రహాలను నెలకొల్పారు. వీటిలో 53 భారీ విగ్రహాలను పోలీసుల అనుమతితో ఏర్పాటు చేశారు. 23 విగ్రహాలను అనధికారికంగా ఏర్పాటు చేశారని ఎస్ఐ బి రవిరాజు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా అపసృతులు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని పోలీసులు తెలిపారు.

చీరాల : వినాయచవితి సందర్భంగా పట్టణంలోని పాపరాజుతోటలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహవ వద్ద ఎంఎల్ఎ కొండయ్య పూజలు చేశారు. భక్తులు ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం టిటిడి నుండి విచ్చేసిన వేద పండితులు అయనను ఆశీర్వాదంచారు. కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, కౌన్సిలర్ సూరగాని లక్ష్మి, ఉల్లిపాయల సుబ్బయ్య పాల్గొన్నారు.

ముండ్లమూరు : వినాయక చవితి సందర్భంగా మండపాల వద్ద ఎలాంటి వివాదాలు లేకుండా కాజరుపుకోవాలని ఎస్ఐ వై నాగరాజు సూచించారు. మండలంలోని సింగన్నపాలెంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఆయన పరిశీలించారు. పోలీసు అనుమతి తీసుకొని గొడవలు లేకుండా సజావుగా చేసుకోవాలని నిర్వహకులు, నాయకులను ఆదేశించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ మానం నాగేశ్వరావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు కందిమల్ల చంద్రమౌళి, టిడిపి నాయకులు వెంకట్రావు ఉన్నారు.

రేపల్లె : వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాలను కమతం ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కమతం సాంబశివరావు సందర్శించి పూజలు నిర్వహించారు. ఓల్డ్ టౌన్ అంకమ్మ చెట్టు వద్ద శివగణేష్ యూత్ ఏర్పాటు చేసిన వినాయక మండపం సందర్శించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువత కోసమే అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, దేవగిరి శంకర్, కందుల బ్రహ్మచింతరాజు, తోట వెంకటరావు, గొట్టిముక్కల సత్యనారాయణ, తోట శ్రీనివాసరావు, తోట లంకేశ్వరావు, దామెర్ల రమేష్, తోట చందు, భోగాది వెంకటేశ్వరరావు, దండా నాగేశ్వరరావు, బర్మా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వినాయక పూజల్లో చీరాల ఎంఎల్ఎ కొండయ్య

పర్చూరు : వినాయక చవితి సంధర్భంగా తూర్పు, మధ్య బజారు, జయంతిపేట, టీ నగర్, లక్ష్మీపురం ప్రదేశాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. అత్యంత భక్తి శ్రద్ధలతో అభిషేకాలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందిస్తున్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఏర్పాట్లు చేసినట్లు మార్టూరు రూరల్ సిఐ జివెల్ శ్రీనివాసరావు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - వేటపాలెం

కొత్తరెడ్డిపాలెం వెళ్లే బైపాస్ జంక్షన్ వద్ద ఆదివారం జరిగిన ప్రమాదంలో మోటుపల్లి పంచాయితీ అడివీది పాలెంకు చెందిన మునగాని అజయ్ కుమార్ గాయపడినట్లు పోలీసులు తెలిపారు. జంక్షన్ వద్ద రోడ్డు దాటేందుకు ద్విచక్ర వాహనంపై ఆగి ఉన్న యువకున్ని చీరాల నుండి కొత్తరెడ్డిపాలెం వెళుతున్న కారు ఢీ కొట్టడంతో అజయ్ కుమార్ కుడికాలు విరిగింది. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడ్డ యువకుడిని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.

టోల్‌ఫ్రీ నెంబర్ ప్రదర్శిస్తున్న హెల్ప్ సంస్థ ప్రతినిధులు

హెచ్ఐవి బాధితులకు అవగాహన

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితుల్లో ఆత్మస్థైర్యం కలిగించడానికి జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఏర్పాటు చేసిన జాతీయ టోల్ ఫ్రీ నెంబర్ 1097పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ పేర్కొన్నారు. 'మీకు తెలుసా' అవగాహన కార్యక్రమం శారద విద్యానికేతన్ పాఠశాల్లో నిర్వహించారు. శారద పాఠశాల వ్యవస్థాపకులు అమెరికాలోని డల్లాస్‌లో ప్రఖ్యాతిగాంచిన సర్జన్ డాక్టర్ పోలినేని సుబ్బారావు మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. 1097 టోల్ ఫ్రీ నంబర్ గురించి అవగాహనా కల్పించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో శారద విద్యానికేతన్ ఎఒ నాగభూషణం, హెల్ప్ ఔట్రిచ్ వర్కర్ కంద్రాతి దుర్గా, పిఈలు రూతు, సల్మా, ప్రమీల పాల్గొన్నారు.

నిమజ్జనం ప్రాంతాల్లో పటిష్ట భద్రత : ఎస్‌పి

ప్రజాశక్తి - రేపల్లె

వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రాంతాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశామని ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. కృష్ణా నదిపై ఉన్న పెనుమూడి వారధి వంతెన వద్ద వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రదేశంలో తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లను ఆయన స్వయంగా ఆదివారం పరిశీలించారు. నిమజ్జనంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సజావుగా జరిగేందుకు జాగ్రత్తలు, ప్రత్యేక ఏర్పాట్లపై పోలీసు అధికారులకు సూచనలు చేశారు. నిమజ్జనంకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా, ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల రాకపోకలకు గట్టి బందోబస్తుతో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. చిన్న పిల్లలు, మద్యం మత్తులో ఉన్నవారిని అనుమతించవద్దన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు, ఫ్లడ్ లైట్లు, లైఫ్ జాకెట్లు, నాటు పడవలు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో సూర్యలంక, వాడరేవు, కృష్ణా నదిపై పెనుమూడి వారధి వంటివి ముఖ్యమైన ప్రాంతాలని అన్నారు. పోలీసు అధికారుల సూచనలు, నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

నిమజ్జన ప్రాంతాలు పరిశీలించిన ఎస్‌పి తుషార్‌డూడి

పంట నమోదుకు సిద్ధపడిన వ్యవసాయ అధికారులు

ముంపునకు గురైన పంటల నమోదు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భారీ వర్షాలకు నీట మునిగిన వరి పొలాలను రైతులు వ్యవసాయ సిబ్బంది ద్వారా నమోదు చేయించుకోవాలని ఎఒ గొల్లపోతు మీరయ్య సూచించారు. గ్రామాల్లో వ్యవసాయ, రెవెన్యూ సర్వేయర్‌తో కలిపి టీంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈపాటికే ఈ క్రాప్ నమోదు చేయించుకోనట్లయితే దెబ్బతిన్న పంట నమోదు ద్వారా ఈ క్రాప్ చేయించుకోవాల్సి ఉందన్నారు. విఎఎ రమేష్, నాయకులు అనగాని ఏడుకొండలు, మాచర్ల హేంసుందర్రావు, ఈడే భాస్కరరావు, కర్ర రాజు పాల్గొన్నారు. వేమూరు మండలంలోని గ్రామాల్లో వర్షాలకు నష్టపోయిన పంట వివరాలు నమోదు టీములు ఏర్పాటు చేసినట్లు ఎఒ సిహెచ్ సునీత తెలిపారు.

ఆహార తయారీలో నాణ్యత ముఖ్యం

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వరద ప్రభావిత ప్రజలకు పంపించే ఆహారాల తయారీలో నాణ్యత ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. . విజయవాడ పంపించడం కోసం ఆహారాన్ని తయారు చేస్తున్న ఏ-1 కన్వెన్షన్ హాలు, ఆర్యభవన్ ఆదివారం ఆమె సందర్శించారు. ఆహారం తయారు చేస్తున్న ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాలను కలెక్టర్ ప్రత్యేకంగా రుచి చూచి వాటి నాణ్యతను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఆదివారం కూడా జిల్లా నుంచి 1,30,000 ఆహార ప్యాకెట్లను పంపించేలా చర్యలు తీసుకున్నట్లు ఆహార పంపిణీ పర్యవేక్షణ బాధ్యులైన పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి.రవి కలెక్టర్‌కు వివరించారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం కోసం పులిహోర, వెజిటబుల్ బిర్యాని ప్యాకెట్లను, తాగునీటి బాటిళ్ళను పంపుతున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట డిఆర్‌డిఎ ప్రాజక్ట్ డైరెక్టర్ టి.వసుంధర, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి.రవి, ఇతర అధికారులు ఉన్నారు.

ఆహారాన్ని రుచి చూస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

పోతురాజు కాలువను ఆధునీకరించాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరానికి ఉత్తరం వైపు ఉన్న పోతురాజు కాలువ ఆధునీకరించాలని ఒంగోలు నగర అభివద్ధి కమిటీ నేతలు డిమాండ్ చేశారు. ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రతినిధుల బందం పోతురాజు కాలువను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ పోతురాజు కాలువ ఆక్రమణలకు గురై చెత్తా చెదారాలు మొక్కలతో నిండి డంపింగ్ యార్డ్‌గా మారిందన్నారు. ఒంగోలు నగరంలో భారీ వర్షాలు వచ్చినప్పుడు నగరంలోని రోడ్లన్నీ జలమయై వర్షపు నీరు షాపులు, ఇళ్ళలోకి వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పోతురాజు కాలువలో పూడిక తీసి ఆధునికరిస్తే వర్షపు నీరు ముందుకు పోయి నగరం జలమయం కాకుండా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం పోతురాజు కాలువ పనులను ప్రారంభించి పూర్తిగా కాకుండా నిలిపివేసినట్లు తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పోతురాజు కాలువను ఆధునీకరించాలని నగర ప్రజలు కోరుతున్నారన్నారు. ఒంగోలు సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కొల్లా మధు మాట్లాడుతూ నగరంలోని ప్రజలు ఇల్లు శుభ్రంగా పెట్టుకుంటారని, చెత్తను కాలువలో వేస్తున్నారన్నారు. కొందరు కాలువలు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, దీంతో వర్షం వచ్చినప్పుడు కాలువల్లో షీల్ట్ పేరుకుపోయి రోడ్లపైకి వర్షపు నీరు వస్తుందన్నారు. పోతురాజు కాలువ లో చెత్త పేరుకుపోయి మురికి, దుర్గంధం, ఈగలు, దోమలతో ప్రజలు విరోచనాలు, విష జ్వరాలు పాలవుతున్నారన్నారు. దోమలు ఉత్పత్తి కేంద్రంగా పోతురాజు కాలువ మారిందని, మలేరియా టైఫాయిడ్ చికెన్ గున్యా వ్యాధులు వ్యాపించి రోగాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. పోతురాజు కాలువ బహుళ ప్రయోజనకరంగా ఆధునీకరించాలని, కాలువపై రెండు పక్కల రోడ్లు నిర్మించాలన్నారు. తద్వారా ఆ ప్రాంతం అభివద్ధికి తో పాటు నగరంలోని ట్రాఫిక్ రద్దీ తగ్గటానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు కార్పొరేషన్ అధికారులు పోతురాజు కాలువపై దష్టి పెట్టి తగిన నిధులు తెప్పించి ఆధునీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధన్నారపు మస్తాన్‌రావు, బి. పాండు. సముద్రాలు పాల్గొన్నారు.

పోతురాజు కాలువను పరిశీలిస్తున్న ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ ప్రతినిధులు

ఆ రహదారులపై ...

ప్రయాణం ప్రమాదమే

- గుంతలతో పొంచిఉన్న ప్రమాదం
- వాహనచోదకుల ఆందోళన
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నుంచి త్రిపురాంతకం వైపు వెళ్లే ఆర్అండ్‌బి రహదారిపై అడుగులోతు గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. వర్షాకాలంలో రహదారిపై గుంతల్లో నీరు నిలుస్తోంది. దీంతో వాహనాఇల రాకపోకల సమయంలో బురదనీరు రోడ్డు పక్కన నడిచి వెళ్లే పాదచారులపై పడుతోంది.

ఇది రాష్ట్ర రహదారి కావడంతో నిత్యం వాహనాలు భారీ సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. యర్రగొండపాలెం నుంచి గుంటూరు, విజయవాడ పట్టణాలకు ఆర్‌టిసి ఆర్టనరీ, ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసులు రాకపోకలు సాగిస్తుంటాయి. విజయవాడ డిపో, వినుకొండ డిపో బస్సులు ఈ మార్గంలో నడుపుతున్నారు. దీంతో యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల ప్రజలు గుంటూరు, విజయవాడ వైద్యశాలలకు వెళ్లాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు.

పుల్లలచెరువు మండలంలోనూ..

పుల్లలచెరువు మండలంలోని పలు గ్రామాల లింకు రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. ఎక్కడ చూసినా అడుగడుకో గుంత మాదిరిగా రోడ్డు తయారయ్యాయి. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి అన్న వ్యత్యాసం లేకుండా దాదాపు అన్ని రోడ్లది ఇదే పరిస్థితి. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో రోడ్ల గురించి పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం ఈ పరిస్థితి వచ్చిందని స్థానికులు పేర్కొన్నారు.

రహదారిపై ఏర్పడిన గుంతలు

గుంతలతో అధ్వానంగా తయారైన రహదారి

పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బి రోడ్డుల్లో ప్రయాణం చేయాలంటే వాహనదారులు బంబేలేత్తుతున్నారు. ప్రధానంగా మండలంలోని ముటుకుల-గుట్లపల్లి, గంగవరం- పుల్లలచెరువు, చాపలమడుగు-మిట్టపాలెం, మానేపల్లి-ముటుకుల, కవలకుంట్ల-పుల్లలచెరువు, పుల్లలచెరువు-గారపెంట, రంగనపాలెం-కుందంపల్లి, మానేపల్లి-అయ్యాగానిపల్లె, ముటుకుల-రెంటపల్లి, ముటుకుల-పుల్లలచెరువు, చాపలమడుగు-సి కొత్తపల్లి రోడ్డుల్లో ప్రయాణం చేయాలంటే నరకయాతన పడుతున్నారు.

పనులు ప్రారంభించి వదిలారు..

పుల్లలచెరువు మండలానికి మూడు కిలోమీటర్ల దూరంలోని గంగవరానికి గత 75 ఏళ్లుగా సరైన రోడ్డు లేదు. దీంతో గ్రామ ప్రజలు నిత్యం పుల్లలచెరువుకు నిత్యవసరాలు, వ్యవసాయ అవసరాలకు ప్రయాణాలు సాగిస్తుంటారు. ఏళ్ల తరబడి రోడ్డు లేకపోవడంతో నిత్యం ఇబ్బంది పడుతున్నారు. సమస్యను గుర్తించిన నాటి టిడిపి ప్రభుత్వ హయంలో 2019లో ప్రత్యేక ప్యారేజ్ కింద రోడ్డు మంజూరు చేసింది. అయితే పనులు మొదలు పెట్టి చిప్స్ తోలగానే 2019 ఎన్నికల కోడ్ వచ్చింది. అప్పటి నుంచి రోడ్డు నిర్మాణం నిలిచిపోయింది. ఎన్నికల అనంతరం కాంట్రాక్టరు మరోసారి రెండవ లేయరు చిప్స్ పోశారు. అయితే వైసిపి ప్రభుత్వం రావడంతో బిల్లులు రాక రహదారి పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. నిర్మాణం కోసం తోలిన చిప్స్ లేచిపోయి వర్షం పడినప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐదేళ్లుగా పనులు నిలిచిపోయినా అధికారులు , ప్రజా ప్రతినిధులు కాని పట్టించుకున్న దాఖలాలు పోలేదు. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

'సూపర్ స్పెషాలిటీ' వైద్య సేవలే లక్ష్యం

- జిజిహెచ్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ
- పెరుగుతున్న ఓపీ సేవలు
- రోగులకు అందుబాటులో మందులు
- పారిశుధ్య నిర్వహణపై చర్యలు
- జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.దుర్గాదేవి

ముఖాముఖి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.దుర్గా దేవి తెలిపారు. జిజిహెచ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. వైరల్ ఫీవర్స్, డెంగ్యూ కేసుల నేపథ్యంలో ఓపీల సంఖ్య పెరుగుతోందన్నారు. రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. జిజిహెచ్ లోప్లాస్టిక్ సర్జరీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. జిజిహెచ్ ద్వారా అందిస్తున్న వైద్యసేవల సూపరింటెండెంట్ 'ప్రజాశక్తి'కి వివరించారు. అవన్నీ ఆమె మాటలల్లోనే....

ప్రభుత్వసర్వజన వైద్యశాల (జిజిహెచ్)లో అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తేవటానికి రృషి చేస్తున్నాం. జిజిహెచ్ చైర్మన్, కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాం. ఆసుపత్రిలో చేరిన రోగులకు అవసరమైన ఆహారం, మంచినీరు, మందులు, ఇతర వైద్య సేవలను అందించేందుకు చర్యలు చేపట్టాం.

సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు

జిజిహెచ్‌కి వచ్చే రోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నాం. న్యూరో సర్జరీ, కార్డియాలజీ, యూరాలజీ, సర్జికల్ ఆంకాలజీ. ప్లాస్టిక్ సర్జరీ వంటి వైద్యసేవలు అందిస్తున్నాం. న్యూరో సర్జరీకి 1 ప్రొఫెసర్, ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సర్జికల్ ఆంకాలజీకి 1 ప్రొఫెసర్, ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ అందుబాటులో ఉన్నారు. కార్డియాలజీ, యూరాలజీ విభాగాలలో ప్రొఫెసర్లు ఉన్నారు. ఆయా విభాగాలకు అవసరమైన పరికరాల కోసం డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్‌కి ప్రతిపాదనలు పంపాం. అవసరమైన పరికరాలను స్థానికంగా కొనుగోలు చేస్తున్నాం. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించే భవనాలు 2025 మార్చి నాటికి పూర్తి చేస్తాం

పెరుగుతున్న ఓపీల సంఖ్య

ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అవుట్ పేషెంట్(ఓపీ) సేవలు పెరుగుతున్నాయి. రోజుకి 1000-1200 మంది అవుట్ పేషెంట్లు వస్తున్నారు. సీజనల్ వ్యాధులు దృష్ట్యా వైరల్ ఫీవర్స్, డెంగీ, చికున్ గున్యా లాంటి వ్యాధులతో రోగులు ఆసుపత్రికి వస్తున్నారు. ఒకటి- రెండు రోజుల్లో డిశ్చార్జ్ అవుతున్నారు. సీజనల్ వ్యాధులకు ఆసుపత్రిలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశాం. 100 ఐసియు బెడ్లు, పీడియాట్రిక్ బెడ్లు, ఇతర బెడ్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు ట్రామా కేర్ సేవలు అందిస్తున్నాం.

తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

ఆసుపత్రిలో చేరిన రోగులు, వారి సహాయకులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం ఆసుపత్రి ఆవరణలో ఆర్ ప్లాంట్, దాతలు ఏర్పాటు చేసిన మంచినీటి కేంద్రాల ద్వారా తాగునీటి అందిస్తున్నాం.

అందుబాటులో మందులు

జిజిహెచ్‌లో రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయి. సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుంచి మందులు వస్తున్నాయి. ఏమైనా మందులు దొరకకపోతే బయట రోగులు కొనుక్కుంటున్నారు. హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ(హెచ్‌డిసి) నిర్ణయాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. దాతల సహకారంతో మరిన్ని సేవలు పెంపొందించేందుకు కృషి చేస్తా.

సెక్యూరిటీ పెంపునకు చర్యలు

జిజిహెచ్, ప్రభుత్వ వైద్య కళాశాలలో సెక్యూరిటీ పెంపుకు చర్యలు చేపట్టాం. ఏజిల్స్ సెక్యూరిటీ సంస్థ కాల పరిమితి ముగియటంతో నవంబర్ 30 వరకూ పొడిగించాం. ఐసియు, క్యాజువాలిటీ, ప్రభుత్వ వైద్య కళాశాల ఆవరణలో సెక్యూరిటీని పెంచాం. రాత్రి వేళల్లో పురుష సెక్యూరిటీ గార్డులు కాపలాగా ఉంటున్నారు. త్వరలో మరిన్ని రక్షణ చర్యలు చేపడతాం.